
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
బుధవారం 3 జనవరి 2018




ఎప్పుడొస్తుందో తెలియని కరెంట్.. టార్చిలైట్ పట్టుకుని పొలానికి వెళితే రాత్రంతా జాగారం.. బావిలో నిండా నీరున్నా పంటకు అందని దైన్యం.. ఇదీ ఇన్ని రోజులు అన్నదాతల దుస్థితి.. ఇప్పుడు పరిస్థితులు మారాయి.. రాత్రి పగలు తేడా లేకుండా త్రీఫేజ్ విద్యుత్ నిరంతరాయంగా సరఫరా అవుతోంది.. రైతన్నలు చీకట్లో చేలలోకి వెళ్లి ప్రమాదాల బారినపడే కష్టం తప్పింది.. పొద్దున్నే దర్జాగా పొలానికి వెళ్లి పంటలకు నీరు పెట్టుకుని చీకటి పడకముందు ఇంటికి చేరుకుంటున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తోంది.. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. తమ కష్టాలు గట్టెక్కాయని సంతోష పడుతున్నారు..

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

6లో

కష్టాలు గట్టెక్కాయి..

- 24 గంటల విద్యుత్‌తో రైతుల్లో హర్షం
- బావుల వద్ద తప్పనున్న పడిగాపులు
- లోవోల్టేజీకి గుడ్‌బై
- పంపుసెట్లకు రక్షణ



ఇంజనీరింగ్ విభాగంలో
ఒకే ఒక్కడు..

- అనుయాయుల కోసం నిబంధనలకు తూట్లు
- నచ్చినవారికి వస్తేనే పనులు.. లేదంటే రద్దు..
- ఇష్టారాజ్యంగా టెండర్ల నిర్వహణ
- బల్దియా ఆదాయానికి భారీగా గండి
- విచారణకు మేయర్ లేఖ

కరీంనగర్ టౌన్

16లో

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను
ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి...
- జిల్లాలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి...
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీస్

7లో

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కైలాస్ విజయ్ వర్గీస్



కాల్చి చంపేస్తామని హెచ్చరించడం
పరువు నష్టమా?

- ఇదంతా ఎవరిని కాపాడడానికి..
- దళిత మహిళా ప్రొఫెసర్‌కు రక్షణ కల్పించలేరా..?
- ప్రొఫెసర్ సుజాతకేమైనా అయితే పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత
- సామాజిక కార్యకర్త దేవి

సుభాష్‌నగర్

7లో

నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణలో పారదర్శకం

కరీంనగర్ క్రైం, జనవరి 2 : వివిధ రకాల నేరాల్లోని నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణలో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. వివిధ రకాల్లోని నేరాల్లో నిందితులకు ప్రభుత్వం తరపున పోలీసు శాఖ వాహనాల్లోనే న్యాయస్థానాలకు తరలిస్తామని పేర్కొన్నారు.

కొదురుపాకలో ఆన్‌లైన్ మోసం

బోయినపల్లి, జనవరి 2: బోయినపల్లి మండలం కొదురుపాకకు చెందిన ఓ మహిళకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి ఆన్‌లైన్‌లో హ్యాక్ చేసి డబ్బులు దండుకున్నట్లు ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపారు. కొదురుపాకకు చెందిన బాలగోని జ్యోతికి డిసెంబర్ 29న గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలను సేకరించాడు. దీంతో జ్యోతి ఖాతా రూ. 40 వేలు, 30వ తేదిన రూ. 37 వేలను దండుకున్నాడు. మోసపోయిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కన్న కొడుకును కడతేర్చిన తల్లి

- అసభ్యంగా ప్రవర్తించి అమ్మచేతిలోనే హతం
- సైకో ప్రవర్తనతో విసిగి రోకలి బండతో దాడి..
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ అపూర్వరావు

మంథని, జనవరి 2: చిన్నప్పటి నుంచి క్రమ శిక్షణరహితంగా పెరుగుతూ.. చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు.. విచక్షణ కోల్పోయి.. తల్లితో అసభ్యంగా ప్రవర్తించి.. చివరకు ఆమె చేతిలోనే హతమైన ఘటన మంగళవారం మంథనిలో సంచలనం రేపింది. మంథని సీఐ నటేష్‌గౌడ్ కథనం ప్రకారం.. స్థానిక ఎరుకలగూడెంలోని పోస్టాఫీసుకు సమీపంలో నివాసం ఉంటున్న ఈర్నాల రేణుక సోమవారం రాత్రి జరిగిన ఘర్షణలో తన కొడుకు దినేష్ (26)ను రోకలి బండతో తలపై బలంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దినేష్ కొంత కాలంగా మద్యం, గంజాయి సిగరేట్లకు, ఇతర చెడు వ్యసనాలకు బానిసగా మారి సైకోలా ప్రవర్తించినట్లు తెలిపారు. ఇంట్లో తరుచూ విచక్షణరహితంగా ఘర్షణకు దిగడం, అందరిని చంపుతానని బెదిరించడం తోపాటు డబ్బు కావాలని, వివిధ రకాలుగా వేధింపులకు దిగేవాడని తెలిపారు. ఏడాది క్రితం ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం దినేష్ తండ్రి లక్ష్మణ్ మృతి చెందడంతో ఇంట్లో తల్లి రేణుక, సోదరుడు హరీష్‌తో కలిసి దినేష్ ఉంటున్నారు. ఈక్రమంలో సోమవారం రాత్రి దినేష్ ఘర్షణకు దిగడం, తల్లి రేణుక పట్ల అసభ్య ప్రవర్తించడంతో ఆమె ఆగ్రహం ఆపుకోలేక రోకలి బండతో తలపై బాదడంతో దినేష్ మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి అన్న హరీష్ ఫిర్యాదు మేరకు, తల్లి రేణుకను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తెలిపారు.



వివరాలు సేకరిస్తున్న ఏసీపీ అపూర్వరావు

వేర్వేరు కారణాలతో నలుగురి ఆత్మహత్య

వేర్వేరు కారణాలతో మంగళవారం నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెంలో జీవితంపై విరక్తి చెంది యువకుడు, మల్లాపూర్ మండలం సిరిపూర్‌లో బావిలో దూకి వృద్ధురాలు, వీణవంక మండలం చల్లూరులో కిరోసిన్ పోసుకోని వివాహిత, రామడుగు మండల కేంద్రంలో కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నారు.



అనూష మృతదేహం

మానకొండూర్, జనవరి 2: మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామానికి చెందిన సీత రాధమ్మ, రాజయ్యలకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు సీత శివకుమార్ (24) అనే యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. శివకుమార్ టీటీసీ పూర్తి చేసి టెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి డీఎస్సీకి సిద్ధం అవుతున్నాడు. మానసికంగా ఆరోగ్యం సరిగా లేక చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్న జీవితంపై విరక్తి చెంది ఆరు నెలలుగా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినట్లు, నాకు కర్మఖాండ పెట్టవద్దని అవయవాలను దానం చేసినట్లయితే నాఆత్మకు శాంతి చేకూరుతుందని సూసైడ్ నోట్‌లో రాసినట్లు తెలిపారు. తల్లి రాధమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.



ఉరివేసుకున్న శివకుమార్

బావిలో దూకి వృద్ధురాలు..

మల్లాపూర్ జనవరి 2: మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సోమ సత్తమ్మ(60) అను వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేక పోవడంతో గ్రామ శివారులోని కాసరపు లచ్చగౌడ్ వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కిరోసిన్ పోసుకొని వివాహిత

వీణవంక, జనవరి 2: మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంపుల సుమలత (28) అనే వివాహిత కిరోసిన్ పోసుకొని మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం కొంత కాలంగా భర్త వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.



సత్తమ్మ మృతదేహం

కడ్పునొప్పి భరించలేక విద్యార్థిని

రామడుగు: మండలం కేంద్రానికి చెందిన ఈరెల్ల అనూష(15)అనే విద్యార్థిని కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంది. మాడల్ స్కూల్‌లో ఎనిమిదో తతరగతి చదువుతున్న అనూష కడ్పునొప్పితో బాధతో స్కూల్‌కు సరిగా వేళ్లలేక పోయేది. ఈ క్రమంలో సోమవారం స్కూల్ సక్రమంగా వెళ్లాలని కుటుంబ సభ్యులు మందలించడంతో సాయంత్రం క్రిమి సంహారక మందుతాగి కిందపడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి గంగారాజు తెలిపారు.

కారు-ట్రాక్టర్ ఢీ: ఇద్దరికి గాయాలు



ధ్వంసమైన కారు

చందుర్తి, జనవరి 2: చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గోలి కరుణాకర్ కుటుంబసభ్యులతో తమ కారులో వేములవాడకు వెళ్తుండగా మూడపల్లి బస్టాండ్ సమీపంలోని కల్వర్డుపై నుంచి కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపైకి రావడంతోనే వేములవాడ నుంచి చందుర్తి వైపునకు వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్న టి. శ్రీనివాస్ అనే మేస్త్రి ఎగిరి కిందపడడంతో తలకు తీవ్ర గాయం కాగా డ్రైవర్ నాగరాజు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గాయపడిన శ్రీనివాస్ అనే కూలీ మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఐదు నెలల క్రితం కాలువ పనులు చేయడానికి వచ్చినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి చందుర్తి సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐ మల్లేశ్‌గౌడ్‌లు చేరుకొని ప్రమాదం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

తిమ్మాపూర్, జనవరి 2: మండలంలోని నుస్తులాపూర్ గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై వాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసుల కథనం ప్రకారం.. గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన చిలువేరు తిరుపతి (48) సంవత్సరాలు సోమవారం రాత్రి మహేంద్ర సుప్రా టీఎస్ 02 యుబీ 7885 నంబర్ గల వాహనంలో దిన పత్రికలను ఎప్పటిలాగే గజ్వేల్‌కు తీసుకెళ్తున్న క్రమంలో రాత్రి 2గంటల సమయంలో నుస్తులాపూర్ గ్రామానికి సమీపంలో రాజీవ్ రహదారికి పక్కన ఉన్న కల్వర్టుకు వాహనం అదుపుతప్పి ఢీకొంది. దీంతో తి రుపతికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనాయి. అధికంగా రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ తిరుపతి తెల్లవారు జామున మృతిచెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

స్వగ్రామంలో విషాదం

గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబాలనికి పెద్ద దిక్కును కోల్పోయామని కన్నీరు మున్నీరయ్యారు. దీందో గ్రామంలో విషాదం నెలకొంది.



మృతిచెందిన బొజ్జ శ్రీనివాస్

వర్ధవల్లిలో ఒకరు..

బోయినపల్లి, జనవరి 2: బోయినపల్లి మండలం వర్ధవల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. వివరాల ప్రకారం బోయినపల్లికి చెంది న బొజ్జ శ్రీనివాస్, మరో యువకుడు కార్తీక్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై కొదురుపాక వైపు వెళ్తున్నాడు. అయితే వర్ధవల్లి ఆర్అండ్ఆర్ కాలనీ నుంచి గుర్తుతెలియని వ్యక్తి టీ వీఎస్ ఎక్సెల్‌పై వస్తుండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో శ్రీనివాస్ అక్కడిక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపారు.

నేర వార్తలు

అత్యాచారయత్నం కేసులో ఇరువురి అరెస్టు

ఇల్లందకుంట, జనవరి 2: మండలంలోని చిన్నకోమటిపల్లి, పాతర్లపల్లి గ్రామాలకు చెందిన ఇరువురిపై మంగళవారం అత్యాచారయత్నం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అనుమాళ్ల నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన మూడేడ్ల భద్రయ్య, పాతర్లపల్లి గ్రామానికి చెందిన కొడారి దేవేందర్‌లు నవంబర్‌లో అదే గ్రామానికి చెందిన వివాహితులపై అత్యాచారయత్నం చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి, వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆకస్మాత్తుగా కిందపడి గొర్రెల కాపరి మృతి

సారంగాపూర్, జనవరి 2 : మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మ్యాకల రాయమల్లు(45) అనే గొర్రెల కాపరి మంగళవారం రోజువారిలాగానే గొర్రెలను మేపడానికి అడవికి వెళ్లగా ఆకస్మాత్తుగా కింద పడి మృతిచెందాడు. కొంతసేపటికి తోటి కాపరులకు కనిపించకపోవడంతో వెతకగా మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడికి భార్య శంకరవ్వ, కుమారుడు రాము, కూతురు మల్లేశ్వరి ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రణధీర్ కుమార్ తెలిపారు.

ముగ్గురిపై రేప్ కేసు నమోదు

జగిత్యాల టౌన్, జనవరి 2 : జగిత్యాల రూరల్ మండలం హస్నాబాద్ గ్రామంలో ఇటీవల ఓ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిందంటూ ప్రచారం జరిగింది. దీనిపై జగిత్యాల పట్టణ పోలీసులు పూర్తి విచారణ చేపట్టారు.

మంగళవారం కొంత మంది గ్రామస్థులు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఓ యువతిపై ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చేసినట్లు ఫిర్యాదు చేశారు. టౌన్ సీఐ ప్రకాశ్, ముగ్గురు యువకులపై గ్యాంప్ రేప్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పదమూడు మంది మందుబాబులకు జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జనవరి 2 : మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో పదమూడు మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లికుదురుకు చెందిన శివరాత్రి తిరుపతి, సుభాష్‌నగర్‌కు చెందిన నాగిని రాజేష్ ఖన్నా, నారాయణపూర్‌కు చెందిన ఊర రఘులకు రెండు రోజులు, మానకొండూర్‌కు చెందిన రామగిరి రాజులకు ఒక రోజు జైలుశిక్ష జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మరో ఎనిమిది మందికి జరిమానా విధించారు. మొత్తం పదమూడు మంది మందుబాబులకు 27,800 రూపాయల జరిమాన విధించారు.

మోహన్‌రెడ్డి ఏ క్యాటగిరిలో ఉన్నారో స్పష్టం చేయాలి: లోక్‌సత్తా

కరీంనగర్ క్రైం, జనవరి 2: అక్రమ ఫైనాన్స్ వ్యవహారంలో ప్రస్తుతం వరంగల్ జైలులో ఉన్న ఏఎస్ఐ బొబ్బల మోహన్‌రెడ్డి విచారణలో ఉన్న ఖైదీగా ఏ క్యాటగిరిలో ఉన్నారో పోలీసు అధికారులు స్పష్టం చేయాలని లోక్‌సత్తా ఒక ప్రకటనలో కోరింది. ఏసీబీ కేసు సందర్భంగా మంగళవారం జిల్లా కోర్టుకు మోహన్‌రెడ్డిని టాటా సుమో టీఎస్ జీపీఏ 1339లో వచ్చాడని బస్సులో తీసుకొచ్చే బదులు కారులో తరలించేందుకు డీజీపీ ఇంటలిజెన్స్ ఆదేశాలున్నాయా అని లోక్‌సత్తా ప్రశ్నించింది. మోహన్‌రెడ్డి వెంట ఉన్న పోలీసులు యూనిఫాంలో లేరని అలాంటి మినహాయింపులున్నాయా అని లోక్‌సత్తా ప్రశ్నించింది. పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్నతస్థాయి అధికారుల పెట్టుబడులు మోహన్‌రెడ్డి అక్రమ ఫైనాన్స్‌లో ఉన్నందు వల్లే పోలీసులు, సీఐడీ అధికారులు ఆయన పట్ల ఉదాసీనంగా ఉంటున్నారన్నారు. ఏసీబీ అధికారుల కృషి వల్లే ఐదుగురు బినామీల ఆస్తుల్ని బదలాయించినట్లు లోక్‌సత్తా జిల్లా బాధ్యులు ఎన్ శ్రీనివాస్, ప్రకాశ్ హోల్లా, ఆర్ చంద్రప్రభాకర్, కేఎస్ నారాయణ, సయ్యద్ ముజఫర్, గంగారావు, ఎం గంగాధర్, మనోహర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్య, ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, జనవరి 2: తెలంగాణ వైద్య ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు, నగర మేయర్ రవీందర్‌సింగ్ ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ మేయర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అఫ్జాజ్ అహ్మద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి డి.కళావతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్‌కర్ణ ఉపాధ్యక్షులు వి.చంద్రమౌళి, డి.తిరుమల, జిల్లా ప్రధానాసుపత్రి అధ్యక్షుడు టీ.రవీందర్, కార్యదర్శి ఇ.సుష్మ, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాజునాయక్, కోశాధికారి బీవీ రమణప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.చంద్రమౌళి, నాయకులు బి.రోజా, మురళీధర్, కె.జయశీల, ఎం.కల్పన, ఆర్.విజయలక్ష్మి, పి.రాణి, ఎం.సాంబయ్య, వై.రాజన్న, వై.రమణ, ఎండి. హఫీజ్, జె.శివకృష్ణతదితరులు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారయత్నం

శంకరపట్నం, జనవరి 2: మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన వివాహితపై మంగళవారం ఇదే గ్రామానికి చెందిన రామగిరి పర్శరాములు అనే యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వివాహిత ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో పర్శరాములు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్ల వారు తెలిపారు. వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్శరాములుపై 448, 354 శిక్ష కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంత కష్టం!

- బస్సు పాస్ కోసం స్వాతంత్ర్యసమరయోధుల పాట్లు



అవస్థలు పడుతూ మెట్లు ఎక్కుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు

టవర్‌సర్కిల్, జనవరి 2: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులకు ఎవరైనా గౌరవం ఇవ్వాల్సిందే. ఉమ్మడి జిల్లాలో దాదాపు అందరూ 75 ఏళ్లకు పైబడిన వారే ఉంటారు. వీరు ప్రస్తుతం నడవడానికే కష్టంగా మారింది. స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం ఎంతోగౌరవంగా పింఛన్, ప్రయాణ పాస్‌లను అందజేస్తోంది. వీరికీ రైల్వేలో పూర్తిగా ఉచితంగా పాస్ అందజేస్తున్నారు. ఆర్టీసీ మాత్రం వీరికి ప్రయాణంలో సగం కన్సేషన్ ఇస్తోంది. ఇది ప్రతి సంవత్సరం జనవరిలో రినివల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం దాదాపు 150 మంది స్వాతంత్ర్యసమరుయోధులు బస్‌పాస్ పొంది ఉన్నారు. వీరు ప్రతి సంవత్సరం బస్ రాయి తీ పాస్ కోసం నానాపాట్లు పడాల్సి వస్తోంది. అసలే వీరంగా వృద్ధులు. వీరు బస్‌పాస్ కోసం ఆర్టీసీ రెండంతస్తుల భవనం ఎక్కాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు గతంలో విద్యార్థుల ఉచిత బస్‌పాస్‌లను ఆయా పాఠశాలలకు ఒక ఉద్యోగిని పంపించి అందచేశారు. గతంలో దివ్యాంగులు(వికలాంగులు) ఇలాగే పైకి వెళ్లి బస్‌పాస్‌లు తీసుకునేవారు. దివ్యాంగులు ఉమ్మడి జిల్లాలో వేలల్లో ఉండడంతో దివ్యాంగుల సంఘం పోరాటంతో ప్రస్తుతం వారికి ప్రభుత్వ ఆసుపత్రి, డిపోల్లో పాస్‌లు అందజేస్తున్నారు. కానీ స్వాతంత్ర్యసమరయోధుల కోసం బస్‌పాస్‌లు కింద ఇవ్వాలని వారు కోరుతున్నా పట్టించుకునే అధికారులు లేకపోవడం శోచనీయం. మంగళవారం జగిత్యాలకు చెందిన స్వాతంత్ర్యసమరయోధుడు గవ్వ లక్ష్మీరాజం(88) తన బస్‌పాస్ కోసం నానా ఆవస్థలు పడుతూ మెట్లు ఎక్కడం కన్పించింది. కనీసం బస్‌పాస్ కౌంటర్ల దగ్గర కూర్చీలు కూడా లేక పోవంతో బయట అరుగులపై కూర్చోవాల్సిన పరిసితి ఏర్పడింది. జిల్లాలో ఎక్కువగా హుజురాబాద్‌లో స్వాతంత్ర్యసమరుయోధులు ఉన్నారని సమాచారం. స్వాతంత్ర్యసమరయోధులు అందరూ బస్‌పాస్‌ల కోసం కరీంనగర్‌కు వచ్చి రెండు అంతస్తుల భవనం ఎక్కే అవస్థలు లేకుండా వారివారి సమీప డిపోల్లోనే బస్‌పా స్‌లు, కరీంనగర్‌లో కింద బస్టాండ్ మేనేజర్ గదిలో అందించేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తే స్వాతంత్ర్యసమరయోధులకు కొంతైనా గౌరవం ఇచ్చినట్లు పలువురు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

- మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు
- మందుబాబులకు కౌన్సెలింగ్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 2: మద్యం తాగి వాహనాలు నడపరాదని కరీంనగర్ పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం మూలంగా కుటుంబ యజమాని ప్రమాదాలకు గుర్రై ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మందుబాబులు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మైనర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే పోలీసులు పట్టుకుంటారని తెలిసి కూడా అలాగే వాహనాలు నడపడం వారి నిర్లక్ష్యం వెల్లడిస్తుందన్నారు. ప్రమాదాల నియంత్రణ కోసమే డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు కొనసాగిస్తున్నామని అన్నారు. కమిషనరేట్ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 850 మందికి జైలుశిక్షలు పడ్డాయని తెలిపారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్‌డ్రైవ్‌లో మూడోసారి పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు ఆర్టీఏకు సిఫారసు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు పట్టుబడిన సందర్భంలో సంబంధిత శాఖ, సంస్థలకు సమాచారం అందిస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన సందర్భంలో వాహన యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా అన్నివర్గాల ప్రజలు సౌకర్యార్థం హాక్ ఐ ఆప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇకనుంచి మద్యం తాగి వాహనాలు నడపనంటూ పట్టుబడిన వా హనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సంజవ్‌కుమార్, కరీంనగర్ సిటీ ఏసీపీ వెంకటరమణ, సీఐలు తుల శ్రీనివాసరావు, మహేష్‌గౌడ్, విజయ్ కుమార్, సదానందం, ఆర్ఐ జానీమియా పాల్గొన్నారు.

క్యాటరర్స్ నుంచి దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, జనవరి 2: క్యాటరర్స్ నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సబిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎండీ కాలనీలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో హాస్టల్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు భోజన సదుపాయంలు సమకూర్చుటకు గాను అనుభవం, ఆసక్తి గల ఆసక్తి గల వారు మిగతా వివరాలకు ఎల్ఎండీ కాలనీలో గల మహిళా శిశు వికాస కేంద్రం నందు అన్ని కార్యాలయ పని దినాలలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించవచ్చనని తెలిపారు. ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7660022509, 9866710702 అని జిల్లా మనేజర్ సబిత తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

తిమ్మాపూర్, జనవరి 2: మండలంలోని పొలంపల్లి గ్రామానికి చిగుళ్ల నర్సయ్య (70) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్ఎండీ పోలీసుల కథనం ప్రకారం పొలంపల్లి గ్రామానికి చెందిన చిగుళ్ల నర్సయ్యకు కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం తన భార్య కొంరవ్వ కూలీ పనులకు వెళ్లగా మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి దగ్గర ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడని తెలిపారు. మృతుడి భార్య కొంరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సురేందర్‌రెడ్డి తెలిపారు.

ఆస్పత్రుల బంద్ పాక్షికం



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న ఐఎంఏ బాధ్యులు

సుభాష్‌నగర్, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేస్తూ ఆ స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తీసుకు రావడాన్ని వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మంగళవారం దేశ వ్యాప్తంగా ఆసుపత్రుల బంద్‌కు పిలుపునిచ్చింది. జిల్లా కేంద్రంలో ఈ బంద్ పాక్షికంగా కొనసాగింది. ప్రభుత్వాసుపత్రి వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రులు బంద్ పాటించినట్లుగా కనిపించలేదు. ఈ సందర్భంగా ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ బి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐఎంఏ బాధ్యులు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కౌన్సిల్‌లో వైద్య రంగానికి సంబంధం లేని వారిని సభ్యులుగా నియమిస్తున్నారని దీని వల్ల అవినీతి పెరిగే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల యజమాన్యాలు 60శాతం సీట్లు యాజమాన్యానికి ఇచ్చే విధంగా బిల్లులో మార్పులు చేశారని తద్వారా బడుగు, బలహీన వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వైద్య విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకు రానున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను కేవలం అయిదు రాష్ట్రాలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయని 24 రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ జి ఆనందం, కోశాధికారి డాక్టర్ మధుసూధన్‌రావు, డాక్టర్ సాగర్‌రావు, పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ అర్బన్, జనవరి 2 : తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రూపొందించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కరీంనగర్ ఎక్సైజ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఎన్ జగన్‌మోహన్, కె మహేష్‌బాబు, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ ముస్వరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ డీసీ

సమస్యల పరిష్కారానికి ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం

తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు రత్నం

సుభాష్‌నగర్, జనవరి 2: ఆర్టీసీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు రత్నం అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన ఫెడరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్లపై అధిక భారం పడుతుందన్నారు. నాలుగు రోజుల విధులను మూడు రోజులకు, మూడు రోజుల విధులు రెండురోజులకు రెండు రోజుల విధులు ఒక్క రోజుకు విధించడంతో డ్రైవర్లపై అధిక కిలోమీటర్ల భారం పడుతుందని తెలిపారు. తద్వారా డ్రైవర్లకు విశ్రాంతి లేకుండా పోతోందన్నారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉపయోగించే టీమ్ మిషన్లను పల్లె వెలుగులోనూ అమలు చేయడంతో ఓ వైపు డ్రైవింగ్ మరోవైపు టిక్కెట్ల పంపిణీతో డ్రైవర్లు అధిక మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. అంత ఒత్తిడితో పని చేయలేమని ఎవరైనా అంటే వారిని విధుల్లోకి పంపించకుండా స్పేర్‌లో ఉంచుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం హుస్నాబాద్ డిపోలో ఆరుగురు డ్రైవర్లను స్పేర్‌లో ఉంచారని తెలిపారు. ఇంత జరుగుతున్నా గుర్తింపు సంఘాలు నోరు మెదపడం లేదని ఆరోపించారు. అందుకే డ్రైవర్లంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడతామన్నారు. కరీంనగర్ ఒకటో డిపోకు చెందిన డ్రైవర్లు తమ ఫెడరేషన్‌లో చేరినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నం

● నూతన కార్యవర్గం...

ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. చైర్మన్‌గా కె రాజయ్య, అధ్యక్షుడిగా కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీపీ కుమార్, కార్యదర్శిగా జంపన్న, కోశాధికారిగా దిలీప్ కుమార్ ఎన్నికయ్యారు.

వార్తలు

క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీ

కరీంనగర్ క్రైం, జనవరి 2 : సింపతి టిక్ సోల్స్ హ్యూమన్ హెల్పింగ్ సొసైటీ రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరీంనగర్ పోలీసు కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆవిష్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గుండా గుణనిధి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

మందుబాబులకు కౌన్సెలింగ్

కరీంనగర్ క్రైం, జనవరి 2 : కరీంనగర్, కొత్తపల్లి మండలాల్లో ఆదివారం నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన నలుగురు మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కరీంనగర్ రూరల్ సిఐ కే శశిధర్‌రెడ్డి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం నలుగురిని కోర్టులో హాజరుపరిచారు. ఇందులో నగునూర్‌కు చెందిన నామి రాజశేఖర్, నారాయణరావుపల్లికి చెందిన ఊర రమలుకు రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ కోర్టుతీర్పువెలువరించింది.

'వాహనాలు పరిశుభ్రంగా ఉంచాలి'

కరీంనగర్ టౌన్, జనవరి 2: స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నగరపాలక సంస్థకు చెందిన పారిశుధ్య వాహనాలను పరిశీలిస్తుందని, వాహనాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయంలోని పారిశుధ్య వాహనాలను పరిశీలించారు.

నియామకాలు...





సద్దాం హుస్సేన్, షైబాజ్‌ఉల్లాఖాన్

కరీంనగర్ అర్బన్, జనవరి 2 : యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ సెక్రటరీగా షైబాజ్‌ఉల్లాఖాన్, సయ్యద్ సద్దాం హుస్సేన్‌లను నియామకం చేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం అనిల్‌కుమార్ యాదవ్ ఉత్తర్వులు జారీచేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులకు షైబాజ్‌ఉల్లాఖాన్, సయ్యద్ సద్దాం హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మెకు మద్దతు

సుభాష్‌నగర్, జనవరి 2: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రైవేట్ ఆసుపత్రుల బంద్‌కు తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మద్దతు తెలిపినట్లు యూనియన్ అధ్యక్షుడు కాంతాల సంపత్‌రెడ్డి, కార్యదర్శి జేవిఎల్ నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విధానం వల్ల వైద్య, ఆరోగ్య రంగంలో వైద్యవృత్తికి సంబంధం లేని వ్యక్తుల జోక్యం పెరుగుతుందనితెలిపారు. ఆయా వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విధానం పునరాలోచించాలని కోరారు.

కవిత్వ ఝురిలా ఎన్నీల ముచ్చట్లు

55వ కవితా గోష్టిలో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి

కరీంనగర్ కల్చరల్, జనవరి 2: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమికి నిర్వహిస్తున్న ఎన్నీల ముచ్చట్లు ఓ కవిత్వ ఝురి అని ఎస్ఆర్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం అదే కళాశాలకు చెందిన మరో మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె మురళి ఆతిథ్యంలో భాగ్యనగర్‌లో నిర్వహించిన 55వ ఎన్నీల ముచ్చట్ల కవితాగోష్ఠికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెరవే ఎన్నీల ముచ్చట్ల ద్వారా గొప్ప ప్రయోగానికి నాంది పలికిందని 55 నెల ల శ్రమకు అభినందనలని అన్నారు. ఈ ప్రయోగం అన్ని చోట్ల అన్ని జిల్లాల్లో జరిగితే సహృదయులైన కవులు, చక్కని చిక్కని కవిత్వం వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత్వం మనిషిని మనిషిగా నిలబెడుతుందని మంచిని పంచుతుందన్నారు. కవిత్వంతో అలజడి, అశాంతి, అక్రమాలు తగ్గుతాయనే నమ్మకం తనకుందన్నారు. ఎన్నీల ముచ్చట ప్రేరణతో తాను కూడా కవిత్వం రాస్తానని త్వరలో ఆతిథ్యం కూడా ఇస్తానన్నారు. డాక్టర్ కె మురళి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కవిత్వం అంటే ఎంతో ఇష్టమని గడిపాళెం రఘునాథం కవి ప్రేరణతో కవిత్వంలో మెళకువలు నేర్చుకున్నానన్నారు. ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం కవులు తమ కవితలను వినిపించారు. జిల్లా అధ్యక్షుడు కూకట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి సివి కుమార్, విలాసాగరం రవీందర్, ఖాలీద్, డి శ్రీధర్, సంజీవ్, నసీరుద్దీన్ , ప్రవీణ్, సత్యం, మహేందర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న కవులు, రచయితలు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆడిట్ ఉద్యోగులు

సుభాష్‌నగర్, జనవరి 2: స్టేట్ ఆడిట్ ఉద్యోగులు మంగళవారం కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆడిట్ ఉద్యోగుల సంఘం జిల్లాకార్యదర్శి సిహెచ్ జోయల్ తీసుకువచ్చిన డస్టులను జిల్లా ఆడిట్ అధికారి రంజిత చికిలే తుల మీదుగా నాల్గవ తరగతి ఉద్యోగులకు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఆడిట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవో నాయకులు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను క్యాంప్‌కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శికాళీచరణ్, కేంద్ర సంఘం నాయకుడు సుద్దాల రాజయ్య గౌడ్, సంగెం లక్ష్మణ్‌రావు, జిల్లా కోశాధికారి వేముల రవీందర్, నాగరాజు, పి శంకరయ్య, రవీందర్‌రెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి నూగూరి సుధీర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కమ్యూనిస్టు దిగ్గజం ఏబీ బర్దన్

టవర్‌సర్కిల్, జనవరి 2: భారత కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం ఏబీ బర్దన్ అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అందె స్వామి అన్నారు. సీపీఐ జాతీయ ప్రధానకార్యదర్శిగా పనిచేసి రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఏబీ బర్దన్ రెండో వర్ధంతి సందర్భంగా బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన బర్దన్ చిత్రపటానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, కాల్వ నర్సయ్య యాదవ్‌లు పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందె స్వామి మాట్లాడుతూ సీపీఐ నిర్మాణంలో మొదటి తరం నాయకులు బర్దన్ అని దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి అనంతరం పార్టీ నిర్మాణం కీలక భూమిక పోషించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాల్వ నర్సయ్య యాదవ్, జిల్లా కార్యవర్గసభ్యులు పైడిపల్లి రాజు, పంజాల శ్రీనివాస్, న్యాలపట్ల రాజు, నగర కన్వీనర్ కసిబోజుల సంతోష్‌చారి, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి మణికంఠరెడ్డి, నూనవత్ శ్రీనివాస్, ఇందుర్తి వార్డుసభ్యులు అందె సురేష్, ఆఫస్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయి

డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 2: క్రీడలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయని విద్యార్థులు, యువత క్రీడలను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కరీంనగర్ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జీకే యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా మంగళవారం 6 మ్యాచ్‌లను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన మొదటి మ్యాచ్‌లో గోపాల్‌పూర్, కేసీసీ జట్లు తలపడ్డాయి. ఈ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని మ్యాచ్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. జీకే యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు ప్రతిభచాటి రంజిస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేసీసీ జట్టు 104 పరుగులు చేసింది, అనంతరం బ్యాటింగ్ చేసిన గోపాల్‌పూర్ జట్టు 105 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గోపాల్‌పూర్‌కు చెందిన విజయ్ బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

మ్యాచ్ అనంతరం డిప్యూటీ మేయర్ హెల్మెట్‌ను అతనికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుగా అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పూర్ సహకార సంఘం అధ్యక్షుడు మంద రాయమల్లు, సర్పంచ్ మల్లయ్య, దుర్శేడ్ సర్పంచ్ తిరుపతి, జీకే యూత్ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలోజు వెంకట్, కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గెలిచిన గోపాల్‌పూర్ జట్టుకు మంద రాయమల్లు 5 వేల రూపాయలు అందించారు.



గెలుపొందిన గోపాల్‌పూర్ జట్టు

నేడు మంత్రి రాక

వీణవంక, జనవరి 2: మండలంలో బుధవారం మంత్రి పర్యటిస్తారని, అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని మండల టీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం, రామక్రిష్ణాపూర్‌లో బ్రిడ్జి, చెక్‌డ్యాంలను ప్రారంభం, గంగారం, వల్భాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి, సింగిల్ విండో చైర్మన్ మాడ సాదవరెడ్డి, నాయకులు మాడ గౌతంరెడ్డి, శ్రీనివాస్, రాజు, లింగయ్య ఉన్నారు.

ఆహ్లాదకరంగా మారనున్న హుజూరాబాద్ నగరపంచాయతీ

- అజంత-ఎల్లోరా మాదిరి రాతి స్తంభాల స్థాపన
- సుమారు రూ.కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు



పార్క్‌ను అభివృద్ధి చేస్తున్న దృశ్యం



ఎల్లోరాలోని రాతి స్తంభం నమూనా

హుజూరాబాద్ టౌన్, జనవరి 2: హుజూరాబాద్ నగరపంచాయతీ రూపురేఖలు మారనున్నాయి. అభివృద్ధి పనులు చిరస్థాయిలో నిలిచేందుకు పనులు చేపడుతున్నారు. సుమారు కోటి రూపాయలతో నిర్మిస్తున్న నగరపంచాయతీ నూతన భవనం 90శాతం పూర్తైంది. కార్యాలయ ఆవరణంలో బీటీ రోడ్డు, అజంత-ఎల్లోరాలో గల రాతి స్తంభాలను స్థాపించనున్నారు. 20ఫీట్ల ఎత్తుతో నాలుగు రాతి స్తంభాలను పట్టణంలో తయారు చేయిస్తున్నారు. ఒక్కొక్క స్తంభంపై మతసామరస్యం పరిఢవిల్లే విధంగా వాటిని చెక్కిస్తున్నారు. రాతి స్తంభం నాలుగు ముఖాలుగా ఒక్కొక్క ముఖం లో ఒక్కో మతానికి చెందిన గుర్తులను వేయించనున్నారు. మధ్యలో ఆరుఫీట్ల వెడల్పుతో డివైడర్, అంతర్గత రోడ్‌ను బీటీతో నిర్మించనున్నారు. కార్యాలయం ఆవరణలోనే పార్క్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో ఆహ్లాదకరమైన మొక్కలు, చిన్నారులు ఆడుకునేందుకు కావాల్సిన ఆట పరికరాలు సమకూర్చనున్నారు. పార్క్‌ను ఆనుకొని హాకర్ జోన్‌ను నిర్మిస్తున్నారు.

- చిరస్థాయిలో నిలిచే విధంగా అభివృద్ధి పనులు

- వడ్లూరి విజయ్‌కుమార్, నగరపంచాయతీ చైర్మన్, హుజూరాబాద్



ఈ పనులన్నీ జనవరి ఆఖరి వరకు పూర్తి చేసి ఫిబ్రవరిలో మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం. మంత్రి ఈటల రాజేందర్ సహకారంతో హుజూరాబాద్ నగరపంచాయతీ ఆవరణలో అభివృద్ధి పనులు చిరస్థాయిలో నిలిచే విధంగా చేపడుతున్నాం. ఆహ్లాదాన్ని పంచేందుకు పార్క్‌ను నిర్మిస్తున్నాం.

‘స్వచ్ఛ హుజూరాబాద్‌కు సహకరించండి’

హుజూరాబాద్ టౌన్, జనవరి 2: హుజూరాబాద్ నగర పంచాయతీని స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల, వ్యాపారులతో విడివిడిగా ఆయన సమావేశమై మాట్లాడారు. పారిశుద్ధ్యాన్ని పాటించాలని కోరారు. పంచయతీ సమస్యలను దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లావణ్య, నగర పంచాయతీ ఏఈ చంద్రమౌళి, సాంబరాజు, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, కరస్పాండెట్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

హుజూరాబాద్, జనవరి 2: హుజూరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బోయపాటి చెన్నయ్య కేక్ కట్ చేశారు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పాల్గొని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీవో క్రిష్ణప్రసాద్, రూరల్ సీఐ రవికుమార్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ వెల్దండి సమ్మయ్య, సీడీపీవో శారద, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, అధికారులు, ఆర్ఐలు, వీఆర్వోలు, పోలీసులు పాల్గొన్నారు.

రైతు ఉత్పాధిక కేంద్రాలతో ఆర్థిక స్థితిగతులు పెంపొందిచవచ్చు

- ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సతీష్‌కుమార్

జమ్మికుంట, జనవరి 2: సహకార సంఘాలను రైతు ఉత్పాదిక కేంద్రాలుగా మార్చడం ద్వారా సంఘాల ఆర్థిక, సామాజిక స్థితిగతులను పెంపొందించవచ్చని ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకంలో భాగంగా ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న 12 సహకార సంఘాల నిర్వహణ, రైతు ఉత్పాదిక కేంద్రాల ఏర్పాటు అనే అంశంపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎన్ వెంకటేశ్వర్‌రావు, డి సురేష్, పియు మెనేజర్ మౌనిక, సిబ్బంది రఘు, దమయంతి, రామారావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నియామకంపై సంబరాలు

హుజూరాబాద్ టౌన్, జనవరి 2: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల హుజూరాబాద్‌లో టీఆర్ఎస్వీ, టీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్

ఇల్లందకుంట, జనవరి 2: ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన తొమ్మిది మందికి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్ఐ అనుమళ్ల నరేష్‌కుమార్ మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అవగాహన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలు చిన్నభిన్నమవుతాయని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, ప్రవీణ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో ధ్వంసమవుతున్న రోడ్లు

హుజూరాబాద్, జనవరి2: కోట్లాది రూపాయలతో ప్రభుత్వం రోడ్లు నిర్మాణం చేపడుతుంటే కొంత మంది ట్రాక్టర్ యజమానుల నిర్వాకం వల్ల రోడ్లు మొత్తం ధ్వంసమవుతున్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి కేజ్‌వీల్స్‌తో వస్తే కేసులు నమోదు చేస్తామని అధికారుల ప్రకటనలు కురిపించడమే తప్ప ఏ ఒక్కరికీ జరిమానా విధించిన దాఖలాలు లేవు. రోడ్లు ధ్వంసమవుతున్న రెవెన్యూ, పోలీసు, ఎంవీఐ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ట్రాక్టర్ యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలనే హుజూరాబాద్ నుంచి ఇప్పల్‌నర్సింగాపూర్, కేసీ క్యాంపు నుంచి దమ్మక్కపేట, రాజాపల్లి - చెల్పూర్, కనుకులగిద్దె, కందుగుల, ధర్మరాజుపల్లి, తుమ్మనపల్లి, సింగాపూర్, తదితర గ్రామాల్లో రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ రోడ్లు వేయించారు. వీటిపైన యాసంగిలో పొలాలు దున్నేందుకు కేజీవీల్స్‌తోనే వెళ్తున్నారు. ఫలితంగా రోడ్లు మొత్తం అధ్వానంగా తయారయ్యాయి. బహిరంగంగానే రోడ్ల వెంట కేజీవీల్స్‌తో ట్రాక్టర్లను తీసుకెళ్తుంటే గ్రామ కార్యదర్శి, సర్పంచ్, వీఆర్వోలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల పైకి కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



దమ్మక్కపేటలో రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో నడుస్తున్న ట్రాక్టర్

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సైదాపూర్, జనవరి 2: మండలంలోని సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిదపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బూడిద చంద్రయ్య, తిపిరిశెట్టి రాములు, వెన్నంపల్లి గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మీల కుటుంబాలను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పల్లెని రవీందర్‌రావు, సర్పంచ్ దొంత సుధాకర్, ఎంపీటీసీ బైరి రాజు, కాంగ్రెస్ నాయకులు పతంగి రవి, అనగోని శ్రీనివాస్, అబ్బిడి రవీందర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, గూళ్ల విష్ణు, రాకేష్, మల్లేష్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జమ్మికుంట, జనవరి 2: ఆరె, ఆరె క్షత్రియ, ఆరె మరాఠా యువజన ఐక్య వేదిక చలో జమ్మికుంట కర పత్రాన్ని మంగళవారం పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శివన్న, రాజమౌళి, నర్సింగరావు, మాధవరావు, ప్రశాంత్, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

దిగివచ్చిన కూరగాయల ధరలు

హుజూరాబాద్, జనవరి 2: మొన్నటి వరకు ఏ కూరగాయలు కొన్నా కిలో రూ.50పైన ధరలు పలికాయి. మూడు రోజుల నుంచి కూరగాయల ధరలు దిగివచ్చాయి. కిలో టమాటా రూ.5కు చేరుకుంది. ఆకు కూరల ధరలు మొత్తం సామాన్యుడికి అందుబాటులో ఉన్నాయి. రైతులు అధిక మొత్తంలో కూరగాయలు సాగు చేయడంతో ధరలు దిగివచ్చాయి. ప్రస్తుతం హుజూరాబాద్‌లో కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాటా కిలో రూ.5, వంకాయ రూ.20, క్యాబేజీ రూ.15, పచ్చి మిర్చి రూ.15, బెండకాయ రూ.20, ఆలుగడ్డ రూ.10, బీన్స్ రూ.20, క్యారెట్ రూ.25, క్యాలీఫ్లవర్ రూ.20, బీట్‌రూట్ రూ.20 ధర పలుకుతుండగా, సొరకాయ ఒక్కటి రూ.5లకే దొరుకుతుంది. ఆకు కూరల ధరలు కూడా దిగి వచ్చాయి. పాలకూర కిలో రూ.10, కొత్తిమీర రూ. 15, మెత్తి రూ. 20, తోటకూర రూ. 15, గోంగూర రూ. 10, సుక్కకూర రూ. 20 ధర పలుకుతుంది. ఒక్క చిక్కుడుకాయ మాత్రం రూ. 40ఉంది. అదికూడా సంక్రాంతి పండుగ వరకు ధర తగ్గనుందని రైతులు చెప్తున్నారు.



మార్కెట్లో విక్రయిస్తున్న వివిధ రకాల కూరగాయలు

[redacted] వార్తలు

సగర సంఘం రాష్ట్ర కమిటీ

హుజూరాబాద్ రూరల్, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర, జిల్లా సగర (ఉప్పర) సంఘం నూతన కమిటీని ఉప్పర సంఘం సభ్యులు మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడిగా ముత్యాల హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా విజేందర్‌సాగర్, కోశాధికారిగా నరేందర్, కరీంనగర్ జిల్లా నుంచి జాయింట్ సెక్రటరీలుగా కానుగంటి శ్రీనివాస్, నలుబాల వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కుర్మిండ్ల రాజు, కుర్మిండ్ల తిరుపతి, సగర జ్యోతి శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా గుంటి శ్రీనివాస్, కుర్మిండ్ల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

‘ఇంకుడు గుంత నిర్మించుకోవాలి’

ఇల్లందకుంట, జనవరి 2: ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకొని భూగర్భ జలాలు అంతరించిపోకుండా చూడాలని సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ రామంచ రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బూజునూర్‌లో స్వయంసహాయక సంఘాలకు పలు అంశాలై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల పద్మ, కార్యదర్శి శ్రావణ్‌కుమార్, కారోబార్ జంపయ్య, వీవీవోలు, గ్రామ జ్యోతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.5140 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, జనవరి 2: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.5140 పలికింది. మంగళవారం స్థానిక మార్కెట్‌కు 620క్వింటాళ్ల విడి పత్తి, 122క్వింటాళ్ల గోనె సంచుల్లో రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ఠ ధర రూ.5140, సగటు ధర రూ.4800, నికర ధర రూ.4200లు చెల్లించి ప్రైవేట్ ట్రేడర్స్ పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

సీఎం, మంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

హుజూరాబాద్ టౌన్, జనవరి 2: వ్యవసాయ రంగానికి 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం పట్ల హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ నాయకులు మంగళవారం సీఎం కేసీఆర్, మంత్రి ఈటల రాజేందర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, పట్టణాధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, హనుమాన్ దేవస్థానం చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైద్యుల నిరసన

జమ్మికుంట, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత సంక్షోభంలోకి తోసే విధంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ జాతీయ స్థాయిలో చేపట్టిన వైద్య బంద్ నిరసనలో భాగంగా మంగళవారం వైద్యులు ఓపీ సేవలు నిలిపివేశారు. జమ్మికుంట, హుజూరాబాద్ మండలాల ఐఎమ్ఏ అధ్యక్షుడు ఎస్ తిరుపతయ్య మాట్లాడారు.కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ముక్క రాజేశ్వరయ్య, పి నాగలింగం, ఎం క్రిష్ణమూర్తి, యు సురేష్, సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ మురళీధర్, ఎ సుధాకర్, కె సురంజన్, ముక్క రాము, ఎమ్ నవీన్, జి లీలారావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలకు రూ.50 వేల విరాళం

కరీంనగర్ క్రైం, జనవరి 2 : నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు తెలంగాణ వైన్స్ యజమానులు జితేందర్‌రెడ్డి, రాజులు రూ. 50 వేలు చెక్ రూపంలో మంగళవారం పోలీసు కమిషనర్ కమలాసన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, సీఐ మహేష్‌గౌడ్ తదితరులున్నారు.



సీపీకి విరాళం అందచేస్తున్న దాతలు

వార్తలు

7న ముగ్గుల పోటీలు

కరీంనగర్ అర్బన్, జనవరి 2 : పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పద్మనాయక వెలమ సంఘం ప్రధానకార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు పద్మనాయకలోని నెంబర్ 1 ఫంక్షన్ హాల్‌లో ముగ్గుల పోటీ నిర్వహించనున్నామని తెలిపారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పాల్గొన దలిచిన మహిళలు ఈ నెల 6న పద్మనాయక కల్యాణ మండపంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

వైరాగ్యం వందవ కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జనవరి 2: కొద్దికాలంగా వివిధ తేదీలు, విశిష్ట వ్యక్తులు, పలుఅంశాలపై కరపత్రాలు రూపొందించి ఆవిష్కరిస్తున్న చామనపల్లి జడ్పీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు వైరాగ్యం ప్రభాకర్ మంగళవారం వందవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్‌లో ప్రముఖ సైకాలజిస్టు, ఆత్మహత్యల నిరోధక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ కరీం యువతా మేలుకో పేరుతో వైరాగ్యం రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ యువత చిన్న కారణాలకే ప్రాణాలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. మనోనిబ్బరంతో సమస్యలను ఎదుర్కొని ఎదురీదాలని చచ్చి సాధించేదేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మహత్యల నిరోధక కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి మహేశ్, మానేరు పర్యావరణ సమితి అధ్యక్షుడు తోట లక్ష్మణ్‌రావు, వృద్ధుల సంక్షేమ సంఘంప్రధానకార్యదర్శి తోడుపునూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య నియమాలు పాటించాలి'

కరీంనగర్ రూరల్, జనవరి 2: ఆరోగ్య నియమాలు పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ప్రముఖ వైద్యుడు బీఎన్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని మొగ్దుంపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ బీఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తహీనత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఆరోగ్యంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులబారినపడకుండా ఉంటామన్నారు. అనంతరం విద్యార్థులకు సిరప్ టానిక్‌లు, మాత్రలు, పల్లిపట్టీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు రూప్సీలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మీశ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బీఎన్ రావు

అలంకారప్రాయం...

- బస్సు బేలో ఆగని బస్సులు
- ట్రాఫిక్‌కు అంతరాయం
- పట్టించుకోని అధికారులు

టవర్‌సర్కిల్, జనవరి 2: నగరంలో పలు చోట్ల ఏర్పాటుచేసిన బస్సుబేలు అలంకారప్రాయమయ్యాయి. ముఖ్యంకూడళ్ల సర్కస్‌గ్రౌండ్, టూటౌన్ ఏరియా, మంచిర్యాలచౌరస్తా, కార్ఖానగడ్డ, కోర్టుచౌరస్తా, రాంనగర్‌లో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు బస్‌బేలు ఏర్పాటుచేశారు. వీటిని మునిసిపల్ శాఖ, ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక స్థలాలను ఎంపిక చేసి ఏర్పాటుచేశారు. ఈ కూడళ్లలో నిత్యం వేలాది వాహనాలు వెలుతుండటంతో ఆర్టీసీ బస్సులు రోడ్డు మధ్య, చౌరస్తాలోనే బస్సులను నిలపడంతో ఇతర వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని రోజులు ఆయా స్థలాల్లో బస్సులను నిలిపిన ఆర్టీసీ డ్రైవర్లు తదుపరి ట్రాఫిక్ బేలలో బస్సులను నిలపటం లేదు. నడిరోడ్డుపై బస్సులను నిలుపుతూ ఇతర వాహనాలకు అనేక ఇబ్బందులను కలుగచేస్తున్నారు. ముఖ్యంగా రద్దీగా ఉండే సర్కస్‌గ్రౌండ్ వద్ద బస్సులను రోడ్డుపైనే నిలుపుతూ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఇక్కడ బస్ బే నిరుపయోగమైంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



బస్‌బేలో ఆపని బస్సులు



రోడ్డుపైనే నిలిపిన బస్సులు



రోడ్డపైనే బస్సులు నిలుపుతున్నారు...

జి మహేశ్-వాహనదారుడు

నగరంలో ఆర్టీసీ బస్సులను రోడ్డుపై యథేచ్ఛగా నిలుపుతున్నారు. బస్సులను నిలిపేందుకు బస్‌బేలను ఏర్పాటుచేశారు. కానీ ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను ఇష్టారీతిగా రోడ్డుపై నిలుపుతూ ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. బస్‌బేలు నిరుపయోగమవుతున్నాయి. ఇకనైనా బస్సులను బస్‌బేలోనే నిలిపేలా సంబంధిత అధికారులు చూడాలి.

• బస్ బేలోనే బస్సులు నిలుపాలి

నెల్లి సతీష్-వాహనదారుడు

నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్ బేలో నిరుపయోగంగా మారాయి. మళ్లీ బస్సులను రోడ్డు మధ్యలో, కూడళ్లలో నిలుపుతూ ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ బస్సులను రోడ్డు మధ్యలో నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలి.



రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

గణేశ్‌నగర్, జనవరి 2: వ్యవసాయానికి సంబంధించి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించినందుకు, విద్యుత్ ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోడూరి ప్రకాశ్, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ మాదవరావులు మంగళవారం ఎస్‌ఈ కార్యాలయం ఎదుట క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోడూరి ప్రకాశ్, ఎస్‌ఈ మాదవరావులు మాట్లాడారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 24 వేల మందికి ఒక స్పెషల్ ఇంక్రిమెంట్ ప్రకటించినందుకు వారికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి పీఆర్సీని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ మాదవరావు, డీఈ టెక్నికల్ ఈశ్వర్‌ప్రసాద్, ఎస్ఏఓ, ఏఏఓలతో పాటు టీఆర్‌వీకేఎస్ నాయకులు ఎస్ మునీందర్, ఎస్ మోహన్‌రెడ్డి, బి శ్రీనివాస్, ఎస్ రాజలింగం, ఎ ప్రకాశ్, ఎస్‌కె మీర్జన్, ఎస్ లక్ష్మీనారాయణ, జి సంజీవ్‌కుమార్, కె తిరుపతి, బి మారుతి, జి సురేందర్, కె రాంబాబు, బి సత్తయ్య, వేణు, యు రామేశ్వర్, బి మల్లారెడ్డి, ఎన్ శ్రీనివాస్, లక్ష్మి, సంధ్యారాణి, పద్మ, సరస్వతి, మణెమ్మ, స్వర్ణలత, రాజవ్వ, అరుణ, కాంతమ్మ పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రకాశ్, మాదవరావు, ఈశ్వర్‌ప్రసాద్

ప్రైవేట్ పాఠశాలల ఫీజు పెంపు నిర్ణయం విరమించుకోవాలి

టవర్‌సర్కిల్, జనవరి 2: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిటీ ప్రైవేట్ పాఠశాలల్లో యేటా 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చు అనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మచ్చ రమేశ్, కసిరెడ్డి మణికంఠరెడ్డిలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ అరికట్టడానికి ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిటీ విద్యార్థుల పక్షాన కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు అనుకూలంగా 10 శాతం ప్రతి యేటా ఫీజులు పెంచుకోవచ్చనడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు తిరుపతిరావు కమిటీ 5 సమావేశాలు నిర్వహిస్తే 4 సమావేశాల్లో ఒక్క నిర్ణయం తీసుకోకుండా ఏకంగా ఈ సమావేశంలో ఫీజుల పెంపు 10 శాతం ప్రతియేటా అని నిర్ణయం తీసుకోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం యాజమాన్యం పక్షం వహించడం ఏమిటని ప్రశ్నించారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష

సుభాష్‌నగర్, జనవరి 2: ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధతకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంఆర్‌పీఎస్ టౌన్ అధ్యక్షుడు గోష్కి అజయ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎంపీలు వర్గీకరణ అంశాన్ని ప్రస్తుత పార్లమెంట్‌తో సమావేశాల్లో లేవనెత్తి కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. అఖిలపక్షాన్ని ఈ నెల 2 నుంచి 5వ తేదీ లోపు తీసుకెళ్లి ప్రధాని పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎంఆర్‌పీఎస్‌తో పాటు ఎంఎస్ఎఫ్, ఎంవైఎస్, ఎంఈఎఫ్, ఎంఎంఎస్ అనుబంధ సంఘాలలో దీక్షలు ఉధృతం చేస్తామన్నారు. ఈ దీక్షకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు, ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ దీక్షలో గోష్కి శంకర్, గసికంటి కుమార్, మాతంగి రమేశ్, తాండ్ర శంకర్‌బాబు, కొయ్యడ వినోద్, సుంచు నరేష్, సుంకపాక దామోదర్, బడుగు నరేష్, అస్థపురం మధు, కత్తుల హేమంత్, జి గసికంటి రమేశ్, ఎర్రోళ్ల ప్రశాంత్, జనగామ నర్సింగ్, కెమసారపు సమ్మయ్య, తదితరులున్నారు.



కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఎంపీఆర్ఎస్ నాయకులు

'ఈ-పాస్ మిషన్లతో ఎరువులను విక్రయించాలి'

శంకరపట్నం, జనవరి 2: కేశవపట్నంలోని పలు ఫర్టిలైజర్ షాపులను మంగళవారం వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ-పాస్ మిషన్లను ఉపయోగించి ఎరువులను విక్రయించాలన్నారు. ఎరువులకు సంబంధించిన రికార్డులను కూడా ఉపయోగించి ఎరువుల వివరాలను నమోదు చేయాలన్నారు.



ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలిస్తున్న ఏవో

రికార్డుల శుద్ధీకరణలో అవినీతి

» మామూళ్లు ఇస్తేనే పహణీల పనులు

» పట్టించుకోని అధికారులు



కేశవపట్నం జీపీకి అంటించిన రెవెన్యూ రికార్డుల ప్రతులు

శంకరపట్నం, జనవరి 2: రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పహణీల శుద్ధీకరణలో సామాన్య రైతులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదు. పాత రెవెన్యూ పహణీలలో పూర్తిగా అవకతవకలు చోటు చేసుకున్నాయి. కొందరు వీఆర్వోలు మామూళ్లకు కక్కుర్తి పడి రికార్డుల నుంచి పట్టేదారు పేర్లను తొలగించారు. కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం గోడకు భూములకు సంబంధించిన వివరాలతో పాటు భూ విస్తీర్ణంకు సంబంధించినా పత్రాలను అతికించారు. ఇందులో అనేక పట్టేదారు పేర్లు మాయం కావడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. కింది స్థాయి అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతేనే పనులు జరగడంపై రైతులు జీర్ణించుకోవడం లేదు. మండలంలో 20గ్రామ పంచాయతీలకు గాను 17రెవెన్యూ గ్రామాలున్నాయి. గ్రామాల్లో అధికారులు టీంలుగా పర్యటించిన ఫలితం దక్కలేదు. పాత పహణీ రికార్డులనే మాత్రమే రెవెన్యూ అధికారులు గ్రామాల్లో చదివి వినిపించి లోటుపాట్లు ఉంటే ఆర్జీలు పెట్టుకుంటే సత్వరమే న్యాయం చేస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో పహణీ నకల్‌లో ఉన్న లోటుపాట్లను సరి చేయాలని ఆర్జీలు పెట్టుకుంటే ఇంత వరకు రికార్డులలో అర్హత గల వారి పేర్లు నమోదు చేయకపోవడంపై అధికారుల తీరుపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వీఆర్వోలు మధ్యవర్తులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారిచ్చిన అమ్యామ్యాలకు రుచి మరిగి అర్హత గల రైతులకు న్యాయం చేయడం లేదు. దీంతో కొందరు రైతులు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన కింది స్థాయి అధికారులు విస్మరిస్తున్నారు. మామూళ్లు ముట్టజెప్పుతేనే అనుకూలంగా ఉన్న ఇద్దరి పేర్లను సాక్ష్యులుగా తీసుకొని పహణీ నకలులో రైతుల పేర్లు నమోదు చేస్తున్నారు. రికార్డులలో అనేక తప్పులు చోటు చేసుకున్న సరిచేయుటకు అధికారులు వెనుకంజ వేస్తున్నారు. నామమాత్రంగా విచారణ జరుపుతున్నట్లు షోలు చేయడమే తప్ప అర్హత గల రైతులకు న్యాయం చేయడం లేదనే ఆరోపణలున్నాయి. భూములకు సంబంధించిన రికార్డులలో అర్హత లేని వారి పేర్లను అధికారులు తొలగించుటకు చర్యలు తీసుకోక కాలయాపన చేస్తున్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు భూ రికార్డుల శుద్ధీకరణలో అర్హత గల రైతులందరికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జేబులు నింపుకోవడమే..



కింది స్థాయి రెవెన్యూ అధికారులు భూరికార్డుల శుద్ధీకరణలో జేబులు నింపుకోవడం తప్ప పనులు చేయడం లేదు. అర్హత గల రైతులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదు. పాత రికార్డులలో నమోదైన పేర్లను కొత్త రికార్డులలో నమోదు చేసి గోడలకు అతికించారు. అధికారులు, సామాన్య రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి.

- వెంగళ శ్రీనివాస్, రైతు, ఇప్పలపల్లి

పట్టాదారు రైతులను విస్మరించరాదు



పట్టాదారు రైతులను అధికారులు విస్మరించరాదు. భూములకు సంబంధించిన పత్రాలు పరిశీలించి సామాన్య రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలి. పాత రెవెన్యూ రికార్డులలో పూర్తిగా అవకతవకలున్నాయి. వాటిని సరిచేసి సామాన్య రైతులకు న్యాయం చేయాలి.

- గోపి వీరమల్లు, రైతు, కరీంపేట

'దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'



దివ్యాంగురాలికి కేక్ తినిపిస్తున్న ఎంఈవో విజయలక్ష్మి

చిగురుమామిడి జనవరి 2: దివ్యాంగుల విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఈవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రంలో అమర ఉన్నత మార్గ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్యారం బోర్డు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవ కార్యక్రమాలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సాగర్, సహదేవ్, భవిత కేంద్రం ఉపాధ్యాయులు వంతడ్పుల తిరుపతి, మాధవి, సీఆర్పీ బెజ్జంకి ఆంజనేయులు ఉన్నారు.

ఎస్ఐని కలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

తిమ్మాపూర్, జనవరి 2: కరీంనగర్ జిల్లా ఆర్డీవో రాజాగౌడ్‌ను తన కార్యాలయంలో కలిసి పూలబోకె ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తిమ్మాపూర్ తహసీల్దార్ జగత్‌సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిప్యూటీ తహసిల్దార్ అశోక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, వీఆర్‌వో శ్రీశైలం ఉన్నారు.



'సైన్స్ అధ్యాపకుల ప్రాజెక్టులకు పేటెంట్ హక్కులు'

తిమ్మాపూర్, జనవరి 2: స్థానిక శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డాక్టర్ యశ్‌పాల్‌సింగ్, పరిశోధనల ఫలితంగా ఆవిష్కరించిన నాలుగు వినూత్న ప్రాజెక్టులకు పేటెంట్ హక్కులు పొందే అర్హత సాధించాయని శ్రీచైతన్య విద్యా సంస్థల సెక్రెటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. యశ్‌పాల్‌సింగ్ రూపొందించిన స్మార్ట్ పెన్ డ్రైవ్, వేలిముద్రలను గుర్తించే వాస్తవిక, ఏటీఎం, మనీ ట్రాన్స్‌ఫర్ బీఎంటీ రీడర్ సిస్టమ్‌లను ఆవిష్కరించి భారత మేథో సంపత్తి హక్కుల కార్యాలయానికి సమర్పించడం జరిగిందన్నారు. వాటిని అంగీకరించి పేటెంట్ హక్కులు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. నాల్గవ పేటెంట్ హక్కుల ఆవిష్కరణను యశ్‌పాల్‌సింగ్, డాక్టర్ గిరిరాజ్ కుమార్ ప్రజాపతిలు కలిసి ఆటోమేటిక్ చానల్ స్విచ్ సిస్టమ్‌ను ఆవిష్కరించి ప్రతిపాదనలు పంపటం జరిగిందని రమేశ్‌రెడ్డి తెలిపారు.

నాలుగు పేటెంట్ హక్కుల నూతన ఆవిష్కరణలు సాధించిన యశ్‌పాల్‌సింగ్ ద్వారా 30కి పైగా పరిశోధన పత్రాల ముద్రణ, రెండు అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, 13 సంవత్సరాల బోధన పరిశోధన అనుభవం, పలు ప్రఖ్యాత జర్నల్స్‌లో పరిశోధన వ్యాసాలు సమీక్షకుడుగా అపార అనుభవం గడించారని తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్‌రెడ్డి, డైరెక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు యశ్‌పాల్‌సింగ్‌ను అభినందించారు.

అక్షరాస్యతతోనే గ్రామాల అభివృద్ధి

» ట్రైని కలెక్టర్ ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న ప్రావీణ్య

తిమ్మాపూర్, జనవరి 2: అక్షరాస్యతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సాక్షరభారత్ సమన్వయకర్తల సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచే దిశగా పని చేయాలని ఆ బాధ్యత గ్రామ కో ఆర్డినేటర్లదేనని తెలిపారు. ప్రతి సమన్వయకర్త అక్షరాస్యత కార్యక్రమాలపై బాధ్యత వహించాలని తెలిపారు. అనంతరం ఉపాధిపథకంలో భాగంగా ఈనెల 6న తేదీన మలివిడత హరితహారం కార్యక్రమంపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ బూడిద ప్రేమలత, ఎంపీడీవో పవన్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ రాధ, ఈవోపీఆర్డీ స్వాతి, ఏవో మమత, ఏపీవో రాధ, ఏపీఎం రాంమోహన్, ఎంసీవో సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్, జనవరి 2: ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లను మంగళవారం ఎన్ఎస్‌యూఐ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు బదిలీపై ఎల్ఎండీకాలా ఎస్ఐగా వచ్చిన శుభ సందర్భంగ పుష్పగుచ్ఛం ఇచ్చి మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి తొర్తి అరవింద్, అల్గునూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ కనకయ్య, నాయకులు ఉన్నారు.

[redacted] సంక్షిప్తం...

'మొక్కలతోనే కాలుష్యం నివారణ'

మానకొండూర్, జనవరి 2: మొక్కలను నాటడం వల్ల కాలుష్యం నివారించవచ్చని గ్రామ సర్పంచ్ తుమ్మల సుజాత అన్నారు. మండలంలోని వెల్ది గ్రామంలోని రోడ్డు వెంబడి 50 మొక్కలను మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, హెడ్‌కానిస్టేబుల్ తిలక్, కార్యదర్శి నాగరాజు, ఫీల్డు అసిస్టెంట్ దర్శేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో గాలికుంటు టీకాలు

మానకొండూర్, జనవరి 2: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆదర్వంలో మంగళవారం గాలికుంటు టీకాలను వేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామానికి 214 ఆవులు, 345 గేదెలు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఉపసర్పంచ్ అశోక్, సిబ్బంది అభిషేక్‌రెడ్డి, విజయలక్ష్మి, నాగేందర్‌సింగ్, రైతులు పాల్గొన్నారు.

'క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

తిమ్మాపూర్, జనవరి 2: స్థానిక శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్‌లోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎప్రానిక్స్ వారిచే బుధవారం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీచైతన్య విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ జి వెంకటేశ్వర్లు, ప్రసాదరాజు, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ కో ఆర్డినేటర్లు గజ్జెల అశోక్, చంద్రసేన, చంద్రసేన పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

శంకరపట్నం, జనవరి 2: మండలంలోని తాడికల్, కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మచ్చయ్య, కుమారస్వామి, దుర్గయ్య కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పరామర్శించి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరస్వామి, రావి సతీష్, దేవునూరి కిష్టయ్య తదితరులున్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

చిగురుమామిడి జనవరి 2: చిగురుమామిడి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మానస(19) డిసెంబర్ 23న హైదరాబాదుకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి ఇంతవరకు రాలేదని యువతి తండ్రి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేరే పని చేసుకోలేక పోతున్నాం...



కోమటిరెడ్డి రాజిరెడ్డి, పోరండ్ల(తిమ్మాపూర్)

నిరంతరంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడంతో ఊరికే విద్యుత్ ట్రిప్ అవుతుంది. దీంతో వేరే పనిచేసుకోలేక పోతున్నాం. పంటకు నీరుపెట్టి వెళ్లిన కొద్దిసేపటికే కరెంట్ ట్రిప్ కావడంతో మళ్లీవచ్చి మోటార్ ఆన్ చేయాల్సి వస్తుంది. 24 గంటల కరెంట్‌తో బోర్లు ఉన్నవారికే లాభం తప్ప బావులు ఉన్నవారికి లాభం లేదు.

గతంలో కరెంటు కోసం ఎదురు చూసేవాళ్లం

తూముల వెంకట్రావ్, రైతు, సిర్సపల్లి (హుజూరాబాద్)



గతంలో పంటకు నీళ్లు పెట్టేందుకు కరెంటు ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూసేవాళ్లం. రాత్రి ంబవళ్లు మోటార్లు పెట్టేందుకు పొలాల వెంబడి చీకట్లోనే వెళ్లేవాళ్లం. రాత్రి పూట పొలానికి నీళ్లు పెట్టేందుకు ఎన్నో కష్టాలు పడేటోళ్లం. ఎప్పుడు వస్తుందో తెలియని కరెంటు కోసం సమయాన్ని వృథా చేసుకునే టోళ్లం. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడంతో రైతుల కష్టాలన్ని తీరినట్లే.

అంతరాయం లేని విద్యుత్ సరఫరాతో సంతోషం

నల్లా సంజీవరెడ్డి, రైతు, ములంగూర్ (శంకరపట్నం)



అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కావడం సంతోషంగా ఉంది. 24 గంటల పాటు విద్యుత్ ఉంటే ఇబ్బంది ఉండదు. గతంలో కరెంటు మోటార్ వద్ద పడిగాపులు కాసి ఎదురు చూశాం. పెళ్లిలు, ఫంక్షన్లకు కూడా వెళ్లలేకపోయేవాళ్లం. కానీ ఇప్పుడు రోజంతా విద్యుత్ ఉండటం లాభదాయకంగా ఉంది.

రాత్రి పొలానికి వెళ్లే బాధ తప్పింది..

కలాల గణపతిరెడ్డి, రైతు, మర్రివానిపల్లి (ఇల్లందకుంట)



రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1నుంచి 24 గంటల విద్యుత్ సరఫరాను అందించడం ఆనందించదగ్గ విషయం.నాణ్యతతో కూడిన విద్యుత్‌ను అందిస్తే రాత్రి పూట పొలాల వద్దకు వెళ్లి నీరు పెట్టే అవసరం ఉండదు. పగటి పూటనే పంట చేళకు నీరు పారించవచ్చు.

ఎప్పుడు పడితే అప్పుడు మోటర్ పెట్టుకోవచ్చు

బొల్లవేని శంకర్, రైతు, జాగీర్‌పల్లి (సైదాపూర్)



తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు 24 గంటల త్రీఫేజ్ కరెంట్ ఇవ్వడం ఆనందంగా ఉంది. 24 గంటల పాటు కరెంటు ఇవ్వడం వల్ల పంట పొలాలకు నీళ్లు పెట్టేందుకు రాత్రి వేళల్లో వెళ్లాల్సిన పరిస్థితి తప్పింది. ఉదయం వేళల్లో కరెంట్ కోసం ఎదురు చూడకుండా ఎప్పుడు వీలైతే అప్పుడు మోటార్ ఆన్ చేసి పొలాన్ని పారిచుకోవచ్చు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



నందికొండ వెంకటరాజిరెడ్డి, రైతు, లస్మక్కపల్లి (వీణవంక)

రైతుల కష్టాలను అ ర్థం చేసుకొని జనవరి 1 నుంచి 24గంటల పాటు కరెంటును అందిస్తున్నా తెలంగా ణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. ఒకప్పుడు మేము రాత్రివేళల్లో కరెంట్ పెట్టేందుకు వెళ్తే ఎన్నో ప్రమాదాలకు గురయ్యేవాళ్లం. ఆ బాధను అర్థం చేసుకొని మాకు 24గంటల పాటు కరెంటు అందిస్తుండంతో మాకు ఎంతో సంతోషంగా ఉంది.

కరెంట్ కోసం పడిగాపులు తప్పాయి



జంగపల్లి మల్లేష్(కొత్తపల్లి)

అర్ధరాత్రి కరెంటు పెట్టె అవసరం లేకుండా పోయింది. కరెంటు కోసం పడిగాపులు కాసే కాలం పోయింది. నీరు ఉంటే ఎప్పుడు పడితే అప్పుడు పంటలకు నీరందించుకోవచ్చు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా ఉంది. ఎంతో ఆనందంగా ఉంది.

ఎంతో ఉపయోగకరం..



మంద తిరుపతి(గోపాల్‌పూర్)


రైతులకు 24 గంటల కరెంటు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇంతక సమయం సందర్భం లేకుండా బావులకు కరెంటు అందించారు. ప్రస్తుతం 24 గంటల కరెంటు ద్వారా ఎప్పుడు పడితే అప్పుడు తడి పెట్టుకోవచ్చు. రాత్రి వేళల్లో ఇబ్బందులు తొలగాయి.

కష్టాలు గట్టెక్కాయి...

- 24 గంటల విద్యుత్‌తో రైతుల్లో హర్షం
- బావుల వద్ద తప్పనున్న పడిగాపులు
- లోవోల్టేజీకి గుడ్‌బై
- రైతుల పంపుసెట్లకు రక్షణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఇరవై నాలుగు గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రైతులు స్వాగతిస్తున్నారు. అన్నదాతలకు ముఖ్యమంత్రి ఇచ్చిన నూతన సంవత్సర కానుకగా దీనిని స్వీకరిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా కరెంట్ మోటార్ల వద్ద పడిగాపులుకాసి విద్యుదాఘాతంతోనో, పాము కాటుతోనో అకాలమృత్యువుపాలయ్యే ప్రమాదం తప్పిందని రైతులు సంతోషిస్తున్నారు. ఎప్పుడు అవసరమైతే అప్పుడే కరెంట్ మోటార్ వేసుకొని పంట పొలాలకు నీరు పెట్టుకోవచ్చని రైతులు ఆనందపడుతున్నారు. గతంలో నిర్ణీత సమయంలోనే విద్యుత్ సరఫరా చేయడంతో ఒకేసారి అందరు మోటార్లు వేసుకోవడంతో లోవోల్టేజీ సమస్య ఉత్పన్నమై కరెంట్ మోటార్లు, ట్రాన్సఫార్మర్లు కాలిపోయి వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఉండేవని, రిపేర్లు పూర్తయ్యే వరకు పంటలు ఎండిపోయిన సందర్భాలు కూడా తమకు పెట్టుబడులు చేతికి రాకుండా చేశాయని రైతులు గుర్తుచేసుకుంటున్నారు. పగటిపూటే కరెంట్ సరఫరా నుంచి 24 గంటల సరఫరా అనేది తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘనత అని రైతులు అభివర్ణిస్తున్నారు.





జిల్లాలో 2,96,732 కనెక్షన్లు

కరీంనగర్ జిల్లాలో 2,96,732 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. 9 గంటల విద్యుత్ సరఫరా చేసినప్పుడు రోజుకు 9.74 మిలియన్ యూనిట్లు అంటే 495 మెగా యూనిట్ల విద్యుత్ వినియోగమయ్యేది.

● జనవరి 1న ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించగా ఒక రోజులో 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అయింది. ఇదేరోజు గత సంవత్సరం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాతో కేవలం 9.46 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. 9 గంటల విద్యుత్ సరఫరాతో పోలిస్తే రోజుకు సుమారు 5 నుంచి 6 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నది.

● ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 24 గంటల విద్యుత్ సరఫరాతో 974 మెగావాట్ల అత్యధిక విద్యుత్ వినియోగం జరిగింది.

● వ్యవసాయ పంపుసెట్లు అధికంగా ఉన్న కారణంగా 24 గంటల విద్యుత్ సరఫరాతో జిల్లాలో రైతులకు అత్యధిక లాభం జరగనున్నది.

● గత సంవత్సరం రైతులు 10 కోట్ల 70 లక్షల రూపాయలు కస్టమర్ చార్జీలుగా ప్రభుత్వానికి చెల్లించాల్సిరాగా ఇప్పటి వరకు 6 కోట్ల 74 లక్షల రూపాయలు మాత్రం చెల్లించారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో సుమారు 15 కోట్ల పైచిలుకు కస్టమర్ చార్జీల కింద ప్రభుత్వానికి సమకూరే అవకాశం ఉన్నది.

● జిల్లాలో ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటితోపాటు బోరుబావులు, వ్యవసాయ బావుల ఆధారంగా కూడా అత్యధికంగా సాగు చేస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక పంపుసెట్లు ఉన్న జిల్లాగా ఉన్న కరీంనగర్‌కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యధిక లబ్ధి చేకూర్చనున్నది.

● రైతులు ఒకవైపు 24 గంటల విద్యుత్ సరఫరాతో సంతోషపడుతున్నా ఊటబావుల ఆధారంగా సాగుచేసుకునేవారు ఒకింత ఆందోళనకు కూడా గురవుతున్నారు. ఎక్కువ లోతైన బోరుబావులు వేసుకున్నవారు నిరంతర విద్యుత్ సరఫరాతో అత్యధిక భూగర్భజలాలను తోడేస్తే బావుల్లోనీరు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆందోళన పడుతున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


బావుల్లో నీరు లేదు.. అయినా మంచిదే...



రాగుల సత్తయ్య, గోపాల్‌రావుపేట్(రామడుగు)

బావుల్లో నీరు లేదు అయినా 24 గంటల విద్యుత్ ఇవ్వడం రైతులకు శుభసూచకం. మూడెకరాల పొలంలో రబీ సాగు చేద్దామనుకున్నాను నీరు లేదు. కరెంట్ ఉంది నీరు లేదు దీంతో ఏం చేయాలో తెలియడం లేదు.

ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ ఉండదు...



నూనె చంద్రారెడ్డి, మాదాపూర్(గన్నేరువరం)

24 గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ ఉండదు. మోటార్లు కాలిపోవు. సౌకర్యవంతంగా ఉంటుంది. బోర్లు 24 గంటలు నడవడం వల్ల బావుల్లో నీటి నిల్వలు తగ్గుతాయి.

బంగారు పంటలు పండుతాయి..



ముస్కు రాజిరెడ్డి, చిగురుమామిడి

రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వడం శుభసూచకం. దీంతో మా కష్టాలు తీరుతాయి. బంగారు పంటలు పండుతాయి.

బావుల్లో నీరు లేనప్పుడు కరెంట్ ఇస్తే ప్రయోజనమేమిటి...

కొత్త రాంరెడ్డి(చొప్పదండి)

బావుల్లో నీరు లేని సమయంలో 24 గంటల కరెంటు ఇవ్వడం వృథానే. వర్షకాలంలో వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండలేదు. బావులు ఎండిపోయాయి. రెండు నుంచి మూడు గంటల వరకే మోటార్లు పోస్తున్నాయి. 24 గంటల కరెంటు ఇస్తే ఎలాంటి ఉపయోగం లేదు.

మా కష్టాలు తీరాయి

లెక్కల సంపత్, రైతు, ధర్మారం (జమ్మికుంట)

24గంటల విద్యుత్ సరఫరా వల్ల రాత్రి పూట పొలం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయం చేయడం వల్లే రైతుల కష్టాలు తెలిసి, నిరంతర విద్యుత్ సరఫరా చేయడం సంతోషంగా ఉంది.

ఇబ్బందులు తప్పాయి...

రామగిరి సంజీవ్, అన్నారం(మానకొండూర్)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇవ్వడంతో ఇబ్బందులు తప్పాయి. రాత్రివేళల్లో కరెంట్ పెట్టేందుకు వెళ్లాల్సిన అవసరం లేదు.

తప్పిన ప్రమాదం.. దిగబడిన లారీ

సిరిసిల్ల టౌన్,జనవరి 2: సిరిసిల్ల పట్టణంలో ఒక వైపు అభివృద్ధి పనులు కొనసాగుతుండగా మరోవైపు లారీ డ్రైవర్ నిర్ల క్షం వల్ల పెను ప్రమాదం తప్పింది. సోమవారం సిరిసిల్ల పట్టణం లోని కలెక్టరేట్ కార్యాలయానికి అతి సమీపంలోని రాజరాజేశ్వర కాంప్లెక్స్‌లోని వినాయక ఫర్టిలైజర్ దుకాణానికి ఎరువుల సంచు లను తీసుకొచ్చిన ఏపీ 15 వై 6262 నెంబర్ గల లారీ కాంప్లెక్స్‌లోకి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇటీవలే నిర్మించిన మురికి కాలువలపై వేసిన సిమెంట్ పూర్తిగా గట్టిపడక ముందే దానిపై నుంచి అధికలోడుతో లారీ రావడంతో ఒక్కసారిగా దిగబడిపోయింది. మురికి కాలువపైకి వచ్చాక కూలీనట్లు ప్రమాదం ఏర్పడి ప్రాణనష్టం జరిగేది. దిగబడిన లారీని బయటకు తీయడానికి నానాతంటాలు పడ్డారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను

ప్రజల్లోకి తీసుకెళ్లాలి..



మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి కైలాస్ విజయ్ వర్గీస్

● బీజేపీ శ్రేణులకు జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీస్ పిలుపు

కరీంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీజేపీ ఐటీసెల్ ద్వారా సమాచారం తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి కైలాష్ విజయ్ వర్గీస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని శివనరేష్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. పశ్చిమబెంగాల్‌లో అక్కడి మమతా ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వ విజయాలను ఐటీసెల్ ద్వారా సమాచారం తెలుసుకొని అక్కడ బీజేపీ మహిళా మోర్చా ప్రచారం చేసినతీరు అద్భుతమని, అది పార్టీకి ఎంతో దోహదం చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రూపాయికి కిలో బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా 29.67 రూపాయలని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క రూపాయి మాత్రమే ఇస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహిళా మోర్చా కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ అసమర్థ, వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పేందుకు ఆందోళనలు నిర్వహించాలన్నారు. కేసీఆర్ ఎంతో చమత్కార నాయకుడని బీజేపీతో స్నేహహస్తం చాచినట్లు వ్యవహరిస్తూ పార్టీని రాష్ట్రంలో బలోపేతం కాకుండా అనేక ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు. దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని, మనందరం కూడా ఆయన ఆశయాల కనుగుణంగా ప్రజల మద్దతు పొందాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు కష్టపడి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరివి వేణుగోపాల్, కోమల ఆంజనేయులు, బాస సత్యనారాయణ, కన్నబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల స్వప్న, సాయిని మల్లేశం, గుజ్జ సతీశ్ రావు, తాళ్లపల్లి హరికుమార్‌గౌడ్, కొట్టె మురళీకృష్ణ, జేరిపోతుల శంకర్, నాయకులు డి శ్రీధర్, సుంకపాక విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి, రాపర్తి విజయ, ఎండీ జవీద్, బోయినపల్లి ప్రవీణ్‌రావు, జీడి సదయ్య, గంట సుశీల, సుజాతరెడ్డి, అనిత, బిట్టు, జితేందర్ రెడ్డి, వివేక్, బేతి మహేందర్ రెడ్డి, కొండూరి అనిల్, కచ్చు రవి పాల్గొన్నారు.

'ఇంటింటికీ బీజేపీని విస్తరించాలి'

వేములవాడ: బీజేపీని ఇంటింటికీ విస్తరించాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయవర్గీయ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణ బీజేపీ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం మంగళవారం స్థానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాటాడారు. దేశంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టుదలతో పనిచేస్తున్నారని, ఇళ్లు లేని వారికి డబుల్ బెడ్ రూంలను మంజూరు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ జంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, పరిశీలకుడు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు యాచమనేని శ్రీనివాసరావు, కూరగాయల శ్రీశైలం, పట్టణాధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

[redacted] వార్తలు

వేస్ట్‌డీకాంపోజర్ ద్వారా ఎరువులు

తయారు చేయవచ్చు

● వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి.ప్రవీణ్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వి.ప్రవీణ్

కరీంనగర్ టౌన్, జనవరి 2: వేస్ట్ డికాంపోజర్ ద్వారా రైతు తనకు తానే స్వయంగా ఎరువును తయారు చేసుకోవచ్చని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.ప్రవీణ్ అన్నారు. మంగళవారం స్థానిక కృషీభవన్ లో గ్రామభారతి, కృషీభవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాస్త్రవేత్తతో వేస్ట్ డీకాంపోజర్‌పై రైతులతో ముఖాముఖీ కార్యక్రమానికి ఆయన ముఖ్యవక్తగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ నేతృత్వంలోని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం రూపొందించిన వేస్ట్ డీకాంపోజర్‌తో పంటకు కావలసిన అన్ని రకాల ఎరువులను రైతు స్వంతంగా తయారుచేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, విశ్రాంత సంయుక్త సంచాలకుడు సముద్రాల జనార్దన్ రావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ఇది ఒక అద్భుతమైన ఉత్పాదన అని, ప్రకృతి వ్యవసాయంలోని కృత్రిమ జీవామృతంగా పని చేస్తుందని చెప్పారు. వ్యవసాయంలో ఇంత మంచి మందు మరొకటి లేదని అన్నారు. ఐదు జిల్లా లనుంచి వచ్చిన రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్త సమాధానాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామభారతి అధ్యక్షుడు కంటె చక్రధర్, కార్యదర్శి కోమటిరెడ్డి రాజారెడ్డి, కోశాధికారి గాలిపల్లి నాగేశ్వర్, కృషీభవన్ చైర్మన్ సిరికొండ కమలాకర్‌రావు, కార్యదర్శి భూంపల్లి మోహన్ రెడ్డి, కార్యవర్గసభ్యులు చెన్నమనేని దామోదర్‌రావు, ఆర్.పరుశరాం, పి.సదాశివరావు, ఎ.రామయ్య, పడాల గౌతమ్, కల్యాణపు కనుకయ్య, కొండాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి నెలా మూడో శుక్రవారం సదరం క్యాంపు

సుభాష్‌నగర్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ప్రతి శుక్రవారం నిర్వహించే సదరం క్యాంపును ఈ నెల నుంచి ప్రతి నెలా మూడో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుహాసిని ఒక ప్రకటనలో తెలిపారు. 19న సదరం క్యాంపును ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్నారని, అర్హత కలిగిన దివ్యాంగులు ఎంపీడీవో, మున్సిపాలిటీ కమిషనర్ ద్వారా టోకెన్ పొంది హాజరు కావాలని సూచించారు.

మధ్యాహ్న భోజన సిబ్బంది వేతనాలు పెంచండి..

● ఎంపీ బి వినోద్ కుమార్

కరీంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మధ్యాహ్న భోజనవసతి కల్పిస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల మనుగడ కొనసాగుతుందని, మధ్యాహ్న భోజన సిబ్బంది వేతనాలను పెంచాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్ రూల్ 377 క్రమము నోటీసు ద్వారా మంగళవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న సిబ్బందికి ఇచ్చే భృతి చాలా తక్కువగా ఉందనే అంశాన్ని ఎంపీ వినోద్‌కుమార్ లేవనెత్తారు. నిరంతరం శ్రమిస్తున్న వంట సిబ్బందిని మాత్రం తాత్కాలిక సిబ్బందిగానే పరిగణిస్తూ స్వచ్ఛంద సేవకులుగానే గుర్తిస్తూ కేవలం వెయ్యి రూపాయల గౌరవ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 25లక్షల మంది మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఉన్నారన్నారు. వారికి వేతనాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని వినోద్‌కుమార్ కోరారు.



మాట్లాడుతున్న ఎంపీ

కాల్చి చంపేస్తామని హెచ్చరించడం పరువు నష్టమా?

● దళిత మహిళా ప్రొఫెసర్‌కు రక్షణ కల్పించలేరా..?

● సామాజిక కార్యకర్త దేవి



సమావేశంలో మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త దేవి

సుభాష్‌నగర్, జనవరి 2: శాతవాహన యూనివర్సిటీ సంఘటన నేపథ్యంలో సోషల్ మీడియాల్లో కొందరు వ్యక్తులు ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతను గౌరీలంకేశ్‌తో పోల్చుతూ నిన్ను కూడా చంపేస్తామని పోస్టులు పెడితే పరువు నష్టం దావా వేయాలని పోలీసులు సూచించడం సరైంది కాదని సామాజిక కార్యకర్త దేవి, ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సి, రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మాక్షి అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో వారు మాట్లాడారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళితే పరువు నష్టం దావా వేసుకోవాలని సూచించడం ఎంత వరకు సమంజసమన్నారు. గౌరీలంకేశ్ లాగా నిన్ను కూడా చంపేస్తామని బెదిరించడం అది క్రిమినల్ చర్యలా కాకుండా పరువు నష్టం కేసులా కనపడుతుందా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో పోలీస్ వ్యవస్థ చట్టాన్ని అమలు చేయదల్చుకుందా, లేదా అని ప్రశ్నించారు. ఎవరిని కాపాడడం కోసం ఇది పరువు నష్టం కేసని అంటున్నారని ప్రశ్నించారు. పోలీసులు రాజ్యాంగాన్ని కాపాడదల్చుకున్నారా లేక మనుస్మృతి ప్రకారం నడవదల్చుకున్నారా అని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థను ప్రశ్నించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఒక దళిత మహిళ ప్రొఫెసర్‌ను పని చేయనివ్వరా లేక తరిమేయదలిచారా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో సుజాతకు కాని దాడులకు గురైన విద్యార్థులకు కాని ఏ చిన్న హాని జరిగినా పూర్తి బాధ్యత తెలంగాణ ప్రభుత్వం, కరీంనగర్ పోలీసులు మాత్రమే అని అన్నారు. ఇది వ్యక్తిగత వ్యవహారం కాదన్నారు. వనరులను దోచుకుంటూ రాష్ట్రంలో స్త్రీలకు, దళితులకు, ఆదివాసీ హక్కులను హరిస్తూ మానవ హక్కులకు భంగం కలిగిస్తున్న దొరతనాన్ని సవాలు చేస్తున్నందుకే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ దొరతనాన్ని అసహ్యించుకోవడం వల్లే తెలంగాణ పోరాటం జరిగిందని ఆ విషయం మర్చి పోయి దొరల రాజ్యాన్నే కొనసాగించాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. చిచ్చు రాజేసింది వారేనని ఆరోపించారు. మనువాదులను అదుపు చేస్తే ప్రజాస్వామ్య హక్కులు కాపాడబడతాయన్నారు. అదుపు చేయలేక పోతే ప్రజలు బజార్లకి వస్తారని దాని పర్యావసనాలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని సూరెపల్లి సుజాతకు రక్షణ కల్పించాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన తామంతా వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామంటే వీధుల్లోకి రావడానికి జడిసి కాదని ఆ పరిస్థితి తీసుకు రావద్దని చెప్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల, పర్ స్క్రిప్ట్ బాధ్యుడు ఆర్కె, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, రచయితి పింగళి చైతన్య, సత్యవతి, ఎస్ఐఓ ప్రతినిధి అబ్దుల్లాహుసేన్, యుద్ధస్వీర్, దళిత ముస్లిం యునైటెడ్ ఫెడరేషన్ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్, వసీం అహ్మద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రథమ, తృతీయ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

గణేశ్‌నగర్, జనవరి 2: శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో (బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఏఎల్) డిగ్రీ ఫస్ట్ ఇయర్, థర్డ్ సెమిస్టర్ పరీక్షలు జనవరి 2 మంగళవారం ప్రారంభమయ్యాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వి రమేశ్, ఉప నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం నిర్వహించిన పరీక్షల్లో ఎవ్వరూ మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ లేదని తెలిపారు. అనంతరం వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల, ఆల్ఫోర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

» అణిచివేతకు గురైన అశేష ప్రజానీకంలో ఆణిముత్యం

» నేడు సావిత్రిబాయి పూలే 187వ జయంతి

పెద్దపల్లి కల్చరల్, జనవరి 2: ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సాహసోపేతమైన, ఆదర్శవంతమైన వ్యక్తిత్వం కలిగిన మహిళగా సావిత్రి బాయి పూలేను చెప్పుకోవచ్చు. దేశంలో తొలి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించక ముందే 1848లో తొలి మహిళా పాఠశాలను నడిపిన మహావ్యక్తి సావిత్రిబాయి. తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మపూలే జీవిత భాగస్వామి. దళితులు, బీసీల, రైతుల, కార్మికుల, మహిళల తొలి మానవ హక్కుల సంస్థ సత్యశోధక్ సమాజ్ స్థాపకుడు పూలే నడిపిన సత్యశోధక ఉద్యమాన్ని ప్రోత్సహించడంలో ఆమె కృషి చిరస్మరణీయం.



భర్తతో కలిసి స్కూల్‌కు వెళుతున్న సావిత్రి బాయి

జననం, చదువు, వివాహం

నిరక్షరాస్యతతోపాటు అజ్ఞానం. మూఢనమ్మకాలు బహుజన సమాజాన్ని చిత్రహింసలు పెడుతున్నాయి. అటువంటి అజ్ఞాన అంధకార యుగంలో వేగు చుక్కలా సావిత్రిబాయి జన్మించింది. మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా ప్రాంతంలోగల శిఖలా గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలోగల నాయగావ్‌లో 1831, జనవరి 3న జన్మించింది. తల్లి పేరు లక్ష్మిబాయి, తండ్రి పేరు ఖండోజీ. ఆరు సంవత్సరాల వయస్సు నుంచే సావిత్రిబాయి పొలం పనులు చేయడం మొదలు పెట్టింది.

9 ఏళ్ల వయసులోనే 1840లో పన్నెండేండ్ల జ్యోతిరావుకు ఇచ్చి వివాహం చేశారు. కుటుంబ బాధ్యత అంతా చిన్న వయసులోనే సావిత్రి భుజాలపై పడింది. 1842లో లిజిట్ సాబ్ సహాయంతో పూలే స్కూల్‌కు వెళ్ల ప్రారంభించాడు. ఇంగ్లీష్ నేర్చుకోవడం మొదలు పెట్టాడు. సావిత్రికూడా ఎందుకు నేర్చుకోకూడదు అని పూలే ఆలోచించి తాను నేర్చుకున్న విద్యను సావిత్రికి నేర్పించడంతో మరాఠిలో చదవడం రాయడం గొప్ప మలుపునిచ్చింది. ఒక ఆదర్శ విప్లవ స్త్రీమూర్తిగా సావిత్రిబాయి చరిత్రకెక్కేందుకు వేసిన తొలి అడుగు ఆమె చదువు నేర్చుకోవడం.

20 ఏళ్ల వయసులో జ్యోతిరావుపూలే మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడై అనంతరం ఒక మిత్రుడి సహాయంతో పునాలోని బుధవారం పేట నివాసి ఖిడే గృహంలో బాలికా పాఠశాలను 1848, జనవరి 1న బాలికా విద్యకోసం దేశంలోనే తొలిసారిగా స్థాపించారు. దీనికి ముఖ్య ఉపాధ్యాయునిగా సావిత్రిబాయిని నియమించగా దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయులురాలిగా చరిత్రకెక్కింది. రచయితగా ఆమె పలు రచనలు చేశారు. దేశ చరిత్రపై పూలే ప్రసంగాలను ఆమె తన సంపాదకత్వంలో ప్రచురించింది. ప్రేమ, అంకితభావం, కర్తవ్య దీక్షలతో సావిత్రి బాయి ప్రజల హృదయాలను గెలుచుకొంది. ఒక మిషనరీలా ఆమె తన సామాజిక లక్ష్యసాధనలో జీవితాంతం నడిచింది పోరాటం చేసింది.

రేపు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల

అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 2: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల సబ్‌జూనియర్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుంచి బాలబాలికల విభాగాలలో పోటీలను నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి నందెల్లి మహిపాల్ తెలిపారు. అండర్ 10, 12, 14 వయస్సు విభాగాలలో పోటీలను నిర్వహించి ప్రతిభ చాటే క్రీడాకారులను 8, 9 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నామన్నారు. రెండు జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఎంఆర్‌వో జారీ చేసిన జనన ధృవ ప త్రంతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటోతో హాజరు కావాలని కోరారు.

కాకతీయ కాలువకు నీటి సరఫరా నిలిపివేత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల, జనవరి 2: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మంగళవారం కాకతీయ కాలువకు నీటి సరఫరాను నిలిపివేశారు. రబీ సీజన్ కోసం డిసెంబర్ 25న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు నీటిని విడుదల చేశారు. 9 రోజుల పాటు నీటిని విడుదల చేసిన అధికారులు మంగళవారం నీటి సరఫరాను నిలిపివేశారు. మంగళవారం సాయంత్రంనాటికి ప్రాజెక్ట్ నీటమట్టం 42.452 టీఎంసీ(1076.10 అడుగులు)లుగా ఉంది.

ఘనంగా ధనుర్మాస పౌర్ణమి వేడుకలు

జగిత్యాల టౌన్, జనవరి 2 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే సాయిబాబా, అష్టలక్ష్మీ మార్కండేయ వేంకటేశ్వర స్వామి, సీతారామచంద్ర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ధరూర్ క్యాంప్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు గోదాదేవి గాజుల రూపంలో దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి హరీష్, భరతేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, సురేష్ రావు, జలంధర్ రావు, ప్రభాకర్, భారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొండగట్టులో భక్తుల రద్దీ



కోనేరు వద్ద భక్తజనం

మల్యాల, జనవరి 2 : కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వేలాదిగా భక్తులు కొండపైకి తరలివచ్చి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అంజన్న సన్నిధిలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 20 వేల మంది అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్ తదితరులు పర్యవేక్షించారు.

బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల సందడి



బద్దిపోచమ్మ ఆలయంలో బారులు తీరిన భక్తులు

వేములవాడ, జనవరి 2: వేములవాడ బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం నాడు బోనాల భక్తులతో సందడిగా మారింది. సోమవారం నాడు శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆనవాయితీ ప్రకారం మంగళవారం నాడు అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల మొక్కు చెల్లించుకున్నారు. ఉదయయే భక్తి శ్రద్ధలతో బోనం వండిన భక్తులు ఊరేగింపుగా బద్దిపోచమ్మ ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పట్టణ వీధుల మీదుగా నృత్యాలు, విన్యాసాలు చేస్తూ బోనంతో ఊరేగింపుగా వెళ్లడం ఆకట్టుకుంది. బోనం మొక్కు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరడంతో బద్దిపోచమ్మ వీధి కిక్కిరిసిపోయింది.



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోబో స్పెషల్ పోలీస్

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాథ్రీబ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





మంచు కురిసే వేళలో..



బస్టాండ్ వద్ద చలి షటర్, మెకానిక్ కార్ఫ్‌తో బైక్‌పై వెళ్తున్న మహిళ

చలి తీవ్రత పెరుగుతోంది.. సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై ఉదయం 8 గంటల వరకు కొనసాగుతోంది... చలితో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు... స్వెటర్లు, గ్లౌజులు, సాక్స్‌లు ధరించి బయటకు వస్తున్నారు. ఉదయం వేళలో రోడ్డు అగుపించకుండ దట్టంగా పొగమంచు కమ్మేస్తోంది. వాహనదారులు లైట్లు వేసుకొని నెమ్మదిగా ప్రయాణించాల్సి వస్తోంది... ఉదయం పల్లె నుంచి పట్టణాలకు వచ్చే పాలు, కూరగాయల విక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు.

- ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి



పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో

లెన్స్ స్టోరీ




గోదావరిఖని, కరీంనగర్ వెళ్లే ఇరువైపుల మంచు పొగతో రోడ్లు



ఐటీఐ గ్రౌండ్‌లో పొగమంచులో జాగింగ్ చేస్తున్న దృశ్యం



శాంతినగర్‌లో చలిమంట కాగుతున్న యువకులు



పెద్దపల్లి-మంథని బ్రిడ్జ్ నుంచి పేరుకున్న పొగమంచు



చింతచెట్టు నీడలో సేద తీరుతున్న గ్రామస్థులు

చింతచెట్లు విరగగాశాయి... దాదాపు 10 ఏండ్ల నుంచి కాత, పూత లేని చింత చెట్లు సైతం ఇప్పుడు కాయలతో అగుపిస్తున్నాయి. కొన్నేళ్ల నుంచి చింతచెట్లకు పూత, కాత లేకుండాపోయాయి. దీంతో ప్రతి ఇంటిలో చింతపండు కొరత తీవ్రంగా ఉండేది. అధిక శాతం దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. ఈయేడు చింత చెట్లకు వాతావరణం అనుకూలించి ప్రతి గ్రామంలో కాయలతో కళకళలాడు తున్నాయి. మరో రెండు నెలల్లో గ్రామస్తులు చింతపండుకు సన్నద్ధం అవనున్నారు. ఎలాంటి చీడ, పురుగు లేకుండా చింతచెట్లు ఏపుగా కాసాయి. ప్రస్తుతం ఓదెల, కనగర్తి, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, కొమిర, కొలనూర్, గుంపుల, గూడెం గ్రామాల్లో చింతలన్ని కాయలతో బరువెక్కాయి.


-ఓదెల

'చింత' తీరేలా..

» విరగగాసిన చింతకాయలు » చింతపండుకు కొరత లేదు

ధర ఎక్కువ దొరుకుడు తక్కువ

ఇప్పటి వరకు పట్టుమని 20 కిలోల చింతపండు ఏ దుకాణంలో లభించే పరిస్థితి లేదు. పావుకిలో చింతపండు రూ.30, కిలోకు రూ.120 చొప్పున లభిస్తోంది. ఇక పెండ్లీలు ఉన్నాయంటే చాలు కిరాణదారులకు పండుగే పండుగ. చింత చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. చెట్టు తోడుక నుంచి మొదలుకొని ఆకు, చిగురు, పూత, పిందెలు, కాయలు కింద రాలే వరకు చింత చెట్టు ఉపయోగ పడుతుంది. చింత లేతచిగురు గ్రామీణులకు ప్రీతి వంతం. చిగురు, ఓనకాయలతో కూర, చెట్నీ తయారు చేస్తారు.



చెట్టుకు విరగకాసిన చింతకాయలు

వ్యవసాయ విద్య.. మిథ్య..

- హంగులున్నా.. భూమి, చేను, చెల్కలు లేవు
- అధ్యాపకుల్లేక కాంట్రాక్టు బోధన
- హాస్టల్ భవనాలు ఉన్నా కరువైన భోజన వసతి
- విద్యార్థులు డబ్బులు చెల్లిస్తేనే భోజనం



ఫోకస్

సర్దాపూర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం

జిల్లాలో ఏర్పాటు చేసిన

వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలకు ఆధునిక హంగులతో సౌకర్యవంతమైన వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ పాఠాలు బోధించే అధ్యాపకుల లేకపోవడంతో విద్య కుంటుపడుతోంది. కాంట్రాక్టు అధ్యాపకులతో అరకొరగా చదువులు సాగుతున్నాయి. పాలిటెక్నిక్ కళాశాలకు వ్యవసాయక్షేత్రాన్ని కేటాయించకపోవడంతో చేను, చెల్క పంటలపై విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కరువైపోయింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామ వ్యవసాయక్షేత్రంపై ప్రత్యేక కథనం....

సిరిసిల్ల రూరల్, జనవరి 2 : సిరిసిల్ల నియోజకవర్గానికి మంజూరైన వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాల కోసం సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామంలో రూ.5.50 కోట్ల తో కళాశాల భవనం, అడ్మినిస్ట్రేషన్ భవనం, రెండు వసతి భవనాలను నిర్మించారు. ఆగస్టు 18న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లు కలిసి ఈ కళాశాల భవ నాన్ని ప్రారంభించారు. సిరిసిల్ల ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో దోహదపడుతుందని మంత్రులు ప్రకటించారు. 2015లో మంజూరైన ఈ కళాశాల కోసం భవనాలను రెండేళ్ళ లోనే ఆధునిక వసతులతో నిర్మించారు. 2015లో ప్రారంభమైన ఈ కళాశాలను పట్టణంలోని శాంతినగర్‌లో అద్దె భవనంలో మొదట్లో ఏర్పాటు చేశారు. 50మంది విద్యార్థులతో వ్యవసాయ విద్యను ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌లో 25 మంది విద్యార్థులు డిప్లొమా పూర్తిచేసి వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. రాష్ట్రంలోనే ఈ కళాశాలను ఆదర్శంగా నిలిపారు.

● రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులు

సిరిసిల్ల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి చేరారు. పదోతరగతిలో విద్యార్థులు సాధించిన జీపీఏ ఆధారంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా కౌన్సెలింగ్ చేసి అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఈ కళాశాలలో రాష్ట్రంలోని నలుమూలలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా రెగ్యులర్ అధ్యాపకులతోపాటు వ్యవసాయ క్షేత్రం లేకపోవడంతో విద్యార్థులకు వ్యవసాయంపై పరిజ్ఞానం కరువైపోయింది. కళాశాలలో అర ఎకరం, బయ ట మరో అర ఎకరం భూమి మాత్రమే ఉంది. పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రత్యేక భూమిని కేటాయిస్తే పంటలపై పరిశోధనలు చేసేందుకు అవకాశముంటుంది.

● భూమి లేదు.. వ్యవసాయం లేదు..


సర్దాపూర్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని వసతులు కల్పించినా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ క్షేత్రాలు లేకపోవడంతో వ్యవసాయ అనుభవాలు లేకుండా పోయాయి. గత సంవత్సరం డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు క్షేత్ర పరిశీలన కరువైంది. రెండో సంవత్సరంలో 56 మంది విద్యార్థులు చదువుతున్నారు. కళాశాల భవనం కోసం 11 ఎకరాలు కేటాయించారు. విద్యార్థుల క్షేత్రపరిశీలన కోసం భూమి కేటాయించలేదు. దీంతో పిల్లలకు క్షేత్రస్థాయి అవగాహన కరువైపోయింది. మరోవైపు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యాబోధన చేయాల్సి ఉండగా కాంట్రాక్టు అధ్యాపకులు, వ్యవసాయ అధికారులే బోధిస్తున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే డిప్లొమా కోర్సులు సక్సెస్ అవుతాయి. భూముల కేటాయింపులు లేకపోవడంతో విద్యార్థులు బోధనలతోనే సరిపెట్టుకుంటున్నారు.



● ఆధునిక హాస్టల్ వసతి ఉన్నా విద్యార్థులకు కరువైన భోజనం

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో బాలబాలికల కోసం ఆధునిక హంగులతో వసతి భవనాలు నిర్మించినా భోజన సౌకర్యం లేకపోవడంతో ప్రతినెల విద్యార్థులు డబ్బులు చెల్లిస్తూ భోజనం చేస్తున్నారు. హాస్టల్‌లో భోజన వసతిని ప్రభుత్వం ప్రారంభించ కపోవ డంతో ప్రతినెల ఒక్కో విద్యార్థి రూ.2500 చెల్లి స్తేనే వంట మనుషులు భోజనం తయారు చేసి ఉదయం, సాయంత్రం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులకు భోజనం భారంగా మారింది. మంత్రి కేటీఆర్ స్పందించి భోజన వసతిని కల్పించాలి.

భోజనం కోసం అవస్థలు పడుతున్నాం



- మానస, నేరెళ్ల, జగిత్యాల జిల్లా

మాది నిరుపేద కుటుంబం. అతి కష్టం మీద నన్ను తల్లిదండ్రులు చదివిస్తున్నారు. వ్యవసాయ పాలి టెక్నిక్ చేస్తే ఉద్యోగంతోపాటు ఉపాధి దొరుకుతుందనే ఆశతో నాలుగు నెలల క్రితం చేరాను. భోజన వసతి లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నా. మా తల్లిదండ్రులు ప్రతినెల రూ.2500 పంపిస్తేనే భోజనం దొరికే పరిస్థితి ఉంది. కళాశాలలో విద్యతో పాటు భోజన వసతి కూడా కల్పించాలి.

క్షేత్రస్థాయి పరిశీలన కరువైంది



-కె.చందర్, డిండి, నల్లగొండ

మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూనే నా సోదరునితోపాటు నన్ను చదివిస్తున్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదవడానికి కష్టపడ్డాను. ఉపాధ్యాయురాలు మాలతి నా చదువుకు ప్రతినెల ఫీజులు చెల్లించడంతో పాటు భోజనానికి డబ్బులను అందిస్తున్నారు. కళాశాలకు భూములను అందించాలి.

డిప్లొమాతో ఉద్యోగ అవకాశం



- డాక్టర్ సీహెచ్. రమేష్, ప్రిన్సిపాల్

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలున్నాయి. బీఎస్సీ వ్యవసాయ అగ్రికల్చర్‌లో 15 శాతం డిప్లొమా చదివిన వారికి కోటా ఉంటుంది. అంతే కాకుండా విత్తన, పురుగుల మందు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. వీటిని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలి. వ్యవసాయ క్షేత్రం లేకపోవడంతో క్షేత్రపరిశీలన ఇబ్బందిగా మారింది. గ్రామశివారులో రైతులు సాగుచేస్తున్న పంటలపైనే అవగాహన కల్పిస్తున్నాం.

శ్రీరామ సరోవర్ ప్రాజెక్టుతో

రైతులకు ఉపయోగం..

ప్రోగ్రెస్ రిపోర్ట్

» ప్రారంభమైన పునఃనిర్మాణ పనులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: శ్రీరామ పాద సరోవర ప్రాజెక్టు రైతులకు ఎంతో ఉపయోగం కానుంది. ఈ ప్రాజెక్టును 2004లో 80 లక్షలతో పనులు చేపట్టగా, 2010లో వచ్చిన వరదల వలన కట్ట తెగిపోయింది. మూడో విడత మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా కట్ట నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు జరుగుతున్నాయి. నిర్మాణం పూర్తయితే జాఫర్‌ఖాన్‌పేట్, కూనారం, పెద్దరాత్‌పల్లి, ఇదులాపూర్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటల్లో నీరు చేరనుంది. మండలంలోని కూనారం గ్రామపరిధిలోని జాఫర్‌ఖాన్‌పేటలోని గుట్టల ప్రాంతంలో 13 ఏళ్ల క్రితం శ్రీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు చేపట్టారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు చివరి ప్రాంతాలు కావడంతో చివరి భూములకు సమృద్ధిగా నీరు అందలేదు. జాఫర్‌ఖాన్ పేట పక్కన రామగిరి కొండలు ఉన్నాయి. వర్షాకాలంలో గుట్టల ద్వారా వస్తున్న వర్షం నీరు నిల్వచేసి చెరువులు, కుంటలు నింపి సాగు నీరు అందించవచ్చని రిటైర్డ్ టీచర్ దండ నరసింహరెడ్డి అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించాలనే ఆలోచనతో సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. 2004లో అప్పటి ప్రభుత్వం శ్రీరామపాద ప్రాజెక్టు కోసం 80 లక్షలు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో శ్రీ రాముని పాదాల ముద్రలు ఉండటంతో శ్రీరామపాద సరోవర్ అని నామకరణం చేశారు. ప్రాజెక్టు పూర్తిచేసిన తరువాత 2010లో భారీ వరదలతో కట్ట తెగింది. దీంతో ఈ ప్రాజెక్టు పునఃనిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. ఈ విషయంపై శ్రీరామ సరోవర్ చుట్టుపక్కల గ్రామాల రైతులు పలుసార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందన లేదు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన మంత్రి ఈటల రాజేందర్‌కు వివరించారు. స్పందించిన మంత్రి 2016, జూలై 19న శ్రీరామసరోవర్ ప్రాజెక్టును పరిశీలించారు. పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రైతులకు ఇచ్చిన హామీతో మూడో విడుత మిషన్ కాకతీయలో భాగంగా 70 లక్షలు మంజూరు చేయించారు. ఈ ప్రాజెక్టుతో మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట, కూనారం, మంగపేట, ఇద్లాపూర్, పెద్దరాత్‌పల్లి, వెన్నంపల్లి గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రామగిరి గుట్ట నుంచి వరదతో ఎన్నో చెరువులకు జలకళ వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు పోలుసముద్రం చెరువు, మర్రి చెరువు, దుంపలకుంట చెరువుతోపాటు కుంటలు నిండనున్నాయి. ఎస్సారెస్పీ డీ-83 కాలువకు చివరి గ్రామాలు కావడంతో శ్రీరామసరోవర్ ప్రాజెక్టులో నిండుగా నీరు ఉంటే డీ-83 కాలువల ద్వారా పంటలకు సమృద్ధిగా నీరు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి కట్ట మరింత ఎత్తు పెంచితే ప్రాజెక్టు నిండా నీరు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.



శీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు జరుగుతున్న దృశ్యం

కట్ట ఎత్తు పెంచితే రామప్ప చెరువును తలపిస్తుంది



- దొమ్మటి శ్రీనివాస్, జాఫర్‌ఖాన్‌పేట

శ్రీరామసరోవర్ ప్రాజెక్టు కట్ట మరింత పెంచితే రామప్ప చెరువు తలపించే రీతిలో నీరు ఉంటుంది. ఈ కట్ట మరింత ఎత్తు పెంచేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ఈ ప్రాంత రైతులకు ఎస్సారెస్పీ నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిధులు మంజూరు చేస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది.

ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేయాలి



- కుర్మశెట్టి చందర్, జాఫర్‌ఖాన్‌పేట

శ్రీరామపాద సరోవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి కట్ట మరింత ఎత్తు పెంచి బలోపేతంగా చేయాలి. ఈ ప్రాజెక్టులో నీరు ఉంటే ఎన్నో పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎస్సారెస్పీ కాలువల నీరు రాకున్నా ఈ నీటిని డీ-83 కాలువలకు మళ్లించుకోవచ్చు. భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలు పండించుకోవచ్చు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ఎప్పుడు జలాశయంలా ఉండేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి.



శ్రీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET 11.15,8.00,10.40
PVR INORBIT MALL 10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
PVR బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR 10.30,1.20,3.40,7.15
INOX ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
INOX కాచిగూడ - 1.15,7.20	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
CINEPRIDE 11.30,2.45,6.30,9.45	MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN MULTIPLEX - 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణభస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30	Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
ASIAN 10.30,4.40,7.30,10.30	Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis ATTAPUR 10.30,1.20,7.30,10.45
ASIAN SHAH చింతల్ - 11.30,6.30	TIVOLI - 11.00,4.45,7.40,10.20
PVR INORBIT MALL 11.00,4.30,11.00	Cine Planet 10.35,1.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 11.00,7.25	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR CENTRAL MALL 11.30,5.15,11.00	11.15,2.15,9.15
PVR 1000,1.15,4.30,7.45,11.00	Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
	ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
	GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX 11.00,2.30,6.00,9.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX 10.00,3.10,10.10,	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్	శ్రీనివాస - జగిత్యాల	పార్థసారథి - కల్వకుర్తి
అమృత - హన్మకొండ	శ్రీనివాస - గోదావరిఖని	సత్యలక్ష్మి - అచ్చంపేట
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	పరమేశ్వరి - కొత్తగూడెం	భవాని 70 - కొత్తకోట
వెంకటేశ్వర - కరీంనగర్	వేణుగోపాల్ - పాల్వంచ	ఓంకార్ - భువనగిరి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శ్రీనివాస - సత్తుపల్లి	రంగ ఎ/సి - కోదాడ
దేవి - నిజామాబాద్	సాయిబాబా - షాద్‌నగర్	తేజ మ్యాక్స్ - సూర్యాపేట
పివిఎన్ - నల్గొండ	వెంకటేశ్వర - వనపర్తి	లక్ష్మి 70 - తాండూర్
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల	దేవి ఎ/సి - జడ్చర్ల	వెంకట్రామ - మహబూబాబాద్
వెంకటేశ్వర - నిర్మల్		

ASIAN ENTERPRISES RELEASE

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | **సంగీత్** - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00	INOX 10.00,1.40,4.15,7.20,10.40	Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00	ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30	MULTIPLEX SVK 11.00,1.45,4.45,7.45,10.45
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20	Cinemax AMEERPET 11.30,1.30,7.45,10.45	TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ 1.50,7.50,10.40	ASIAN 10.45,1.40,4.20,7.35,10.10	ASIAN చింతల్ - 2.15,9.15
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00	Cinemax SHAMEERPET 10.00,4.15,7.30,10.30	దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00	ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50	Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10	ఎ/సి - 11.00,6.00,9.15	ASIAN ఎ/సి - 11.15,2.00,6.00	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PVR FORUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00	Cinépolis KUKATPALLY 10.15,1.50,4.30,7.10,10.45	ASIAN 10.30,1.40,4.20,7.30,10.20	Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15	ఎస్2 సినిమాస్ - వరంగల్
INOX 9.30,12.15,4.30,7.30,10.30	Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15	ASIAN MULTIPLEX KUKATPALLY కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20		

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | **దేవి** ఎ/సి - జనగాం | **రామకృష్ణ** - షాద్‌నగర్ | **నటరాజ్** - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హుసునాబాద్ పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘనపూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదుర్గ

సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 2: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు నెలల కాల వ్యవధిగల సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరి అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ బ్యాచ్ -3 ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ఎంట్రెన్స్ ద్వారా అడ్మిషన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఎంట్రెన్స్ ఈ నెల 19న నిర్వహిస్తామన్నారు.

ప్రవేశ రుసుము, ఎంట్రెన్స్ వివరాలకు 9949765315, 9866841329 నంబర్లలో లేదా, ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్, శాతవాహన గ్రంథాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్, కోర్సు సమన్వయకర్త జి కృష్ణారెడ్డి సూచించారు.

బెయిల్ కోసం ఫేక్ ష్యూరిటీలు: కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 2: కోర్టులో నకిలీ ష్యూరిటీలు సమర్పించిన ఇద్దరిపై కరీంనగర్ రెండో టౌన్‌లో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా సారంగపూర్‌కు చెందిన కోయిలంపట్టి వెంకటేశ్వర్లు అత్యాచారం కేసులో రిమాండ్ అయ్యాడు. అతనికి బెయిల్ కోసం కరీంనగర్ మండలం ఎలబోతారానికి చెందిన ఎల్కటూరి మహేష్, క్యాదాసి సరిత ఫేక్ సాల్వెంట్ సర్టిఫికెట్లు కోర్టులో సమర్పించారని రెండో టౌన్ సీఐ మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఆ ష్యూరిటీలు నకిలీవిగా గుర్తించారన్నారు. కోర్టు సీనియర్ సూపరిటెండెంట్ మాటేటి రవీందర్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు.

నేడు ఎల్‌ఎండీ నుంచి నీటి విడుదల



నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

తిమ్మాపూర్, జనవరి 2: రబీ పంటలకు ఎల్‌ఎండీ ద్వారా నీరు ఎప్పుడప్పుడు విడుదల చేస్తారని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న రైతన్నలకు నీటి విడుదలకు సర్వం సిద్ధం చేశారు. నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఎల్‌ఎండీ దిగువ మానేరు నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఎల్‌ఎండీ సామర్థ్యం 24 టీఎంసీలకు గాను 14.408 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నది. ఎల్‌ఎండీ దిగువకు లక్ష 60 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన లక్ష్యం ఉన్న నీరు కావల్సినంత లేక దిగువకు నీరు తక్కువగానే వదలనున్నారు. దీని ద్వారా నీటి ప్రవాహం తగ్గడం ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం కష్టమే నని అధికారులు తేల్చి చెప్పారు. ఆయకట్టు చివరి భూముల్లో వేసుకునే వరి పంటలకు తాము బాధ్యులం కామని, నీరు ఇవ్వ లేమని ముందే అధికారులు తెలిపారు. 191 కిలోమీటర్ల మేర దాదాపు హుజురాబాద్ వరకు నీరు అందించే అవకాశాలు ఉన్నాయి. బుధవారం మంత్రి ఈటల రాజేందర్ నీటి విడుదల చేస్తారు. ముందుగా 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి సాయంత్రం వరకు 2500 క్యూసెక్కులకు పెంచుతారు. వారబందీ ప్రకారం ఎనిమిది రోజుల ఆన్, 7 రోజుల ఆఫ్ పద్దతిన నీటి విడుదల చేయనున్నారు. ముందస్తుగా నీటి పారుదల శాఖ అధికారులు మంగళవార నీటిని విడుదల చేయనున్న గేట్లతో సహా ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ కాళిదాసు, ఏఈఈ అంజిమున్నిసా, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, సిబ్బంది లక్ష్మారెడ్డి, నారాయణ, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ రిసెట్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, జనవరి 2: తిమ్మాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచిత శిక్షణ కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా (సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్) అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ డైరెక్టర్ పి దత్తాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ (పురుషులు), కంప్యూటర్ హార్డ్ వేర్ అండ్ నెట్ వర్కింగ్ (పురుషులు), దివ్యాంగులకు వారు ఎంచుకున్న కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు ఉండి, తెల్లరేషన్‌కార్డు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని ఆయన తెలి పారు. అభ్యర్థులు 10వ తరగతి మెమో జిరాక్స్, ఆధార్‌కార్డు, 5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతులు కల్పిస్తామన్నారు. వివరాలకు 9949448157, 9849411022 నంబర్లలో సంప్రదించాలన్నారు.

డా.రెడ్డీస్ ల్యాబరేటరీస్‌లో ఉద్యోగ అవకాశాలు

చిగురుమామిడి: గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు డా.రెడ్డీస్ ల్యాబరేటరీస్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీఎం మట్టెల సంపత్‌కుమార్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌లో గల ల్యాబరే టరీస్‌లో వంద ఉద్యోగాలున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీలో 65శాతం మార్కులతో పాసై ఉండాలని, 2017లో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. 18 నుంచి 20 సంవత్సరాల వయస్సుగల వారు అర్హులని తెలిపారు. సంవత్సరానికి జీతం లక్షా 45వేలు ఇస్తారని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ ద్వారా రెగ్యులర్ డిగ్రీ చదివిస్తారని తెలిపారు. సబ్సిడీతో కూడిన హాస్టల్, భోజన వసతి రెండు సంవత్సరాల వరకు కల్పించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ మెమో రెండు కలర్ పాసుపోర్టు సైజు ఫోటోలు ఆధార్, ఓటరు కార్డు తీసుకుని 4వ తేదీన ఉదయం 9 గంటలకు ఈజీ ఎమ్ఎమ్ స్వశక్తి కళాశాల అంబేద్కర్ స్టేడియం కరీంనగర్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

వార్తలు

భూ సేకరణకు నిధుల వివరాలు పంపండి

● రాష్ట్ర నీటి పారుదలశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోషి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

కరీంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భూ సేకరణకు కావాల్సిన నిధుల వివరాలను నిర్ణీత నమూనా పాదాలలో బుధవారం సాయంత్రం లోగా తెలపాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎస్‌కే జోషి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లు, నీటిపారుదలశాఖ ఎస్‌ఈలతో జిల్లాల వారీగా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు, ఖర్చు, మిగిలినవి, ఇంకను కావాల్సిన నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోఫార్మా- ద్వారా జిల్లాలకు మంజూరైన నిధులు, ప్రోఫార్మా-2లో ప్రాజెక్టుల వారీగా నివేదిక, ప్రోఫార్మా- యూటిలైజేషన్ సర్టిఫికెట్లను బుధవారం అప్‌డేట్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లాకు ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నిధుల నుంచి ఎంత ఖర్చు చేశారు, భూ సేకరణ వివరాలు, మార్చి 31, 2018లోగా కావాల్సిన నిధుల గురించి తెలుపాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎస్సారెస్పీ ఇంజనీర్లు, ఆర్డీవో రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చిట్‌ఫండ్స్ అసోసియేషన్ కార్యవర్గం

కరీంనగర్ టౌన్, జనవరి2: జిల్లా రిజిష్టర్డ్ చిట్‌ఫండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక గీతాభవన్ హోటల్‌లో జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా రొంటాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెంట శ్రీనివాస్, కోశాధికారిగా గుజ్జుల అనంతరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా గొట్టుముక్కుల కోమలరెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్‌గా హన్మాండ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నామా రాంమోహన్ రావు, తిరునగరి నరసింహస్వామి, బోయినపల్లి పరమరావు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా చీటి సత్యనారాయణరావు, అనంతుల చంద్రకాంత్, కార్యవర్గ సభ్యులుగా ఆర్.రాంరెడ్డి, వి.వెంకటేశం, ఎం.అశోక్, ఎ.తిరుపతి, ఎ.రంజిత్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ జీఎస్‌టీ తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఇంజనీరింగ్ విభాగంలో 'ఒకే ఒక్కడు..'



నగరపాలక సంస్థ కార్యాలయం (ఫైల్)

కరీంనగర్ టౌన్, జనవరి 2: నగరపాలక సంస్థలో అత్యంత కీలకమైన విభాగం ఇంజనీరింగ్‌శాఖ. ఈ శాఖలో ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్‌ఈ), ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఈఈ), ఐదుగురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (డీఈఈ), 10 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఏఈఈ), ఇద్దరు టెక్నికల్ ఆఫీసర్లు (టీవో)లు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన కొత్త జీవో ప్రకారంగా కోటి రూపాయల విలువ చేసే పనులకు ఇక్కడే టెండర్లు నిర్వహించడంతోపాటు ఆ పనులు పూర్తి చేయించే అధికారం ఉంది. ఇటు మంది మార్బలం, అటు పని చేసే అధికారం, మరోవైపు వివిధ పథకాల నుంచి మంజూరై నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు కదలడం లేదు. దీంతో నగరపాలక సంస్థకు చెడ్డపేరు వస్తోంది.

● **అస్మదీయులకు అండగా..**

వీటన్నిటికి కారణాలను అన్వేషించినా, రెండేళ్లుగా నిర్వహించిన టెండర్లను సమగ్ర విచారణ చేసినా ఇందుకు బాధ్యులు ఒక ఉన్నతాధికారి ఒకే ఒక్కడుగా ఇంజనీరింగ్‌శాఖను శాసిస్తున్నాడనే వాస్తవం వెలుగు చూస్తుందని బల్దియాలో ప్రతి ఒక్కరు చెబుతారు. నగరపాలక సంస్థలో ఆ ఒకే ఒక్క అధికారికి మరో అధికారి సహకరిస్తున్నాడని, వీరిద్దరు కలిసి టెండర్లలో నిబంధనలను పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా వారికి ఇష్టమైన వారికే పనులను అప్పగిస్తూ భారీగా ముడుపులు తీసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు సదరు అధికారి పనులు ఇవ్వకుండా అన్యాయం చేశారంటూ కొంత మంది కాంట్రాక్టర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారులనూ ఆయన పక్కదోవపట్టించారని, దీంతో సదరు ఉద్యోగిపై చర్య తీసుకోవాలని స్వయంగా మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఉన్నతాధికారులకు లేఖ రాయడం నగరపాలక సంస్థలో హాట్ టాపిక్‌గా మారింది.

● **విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు**

సదరు అధికారులు నిబంధనలను పక్కనబెట్టి అవినీతికి పాల్పడుతున్నారని, బల్దియాకు కూడా నష్టం కలిగిస్తున్న ఆ ఇద్దరు అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ 20వ డివిజన్ కార్పొరేటర్ నేతికుంట కళాశాతి భర్త మాజీ కార్పొరేటర్ నేతికుంట యాదయ్య విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారితోపాటు ఈఎన్‌సీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌కు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్వహిస్తున్న టెండర్లలో అవకతవకలకు పాల్పడుతున్నారని, సమగ్ర విచారణ జరిపించి ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. టెండర్లను నిర్వహిస్తున్న ఈఈ మోహన్‌కుమార్, డీఈఈ లక్ష్మీనారాయణ తమకు అనుకూలమైన వారికే పనులు ఇప్పించే విధంగా నిబంధనలను మార్చుతూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఏపీడీఎస్ఎస్ కోడ్ రూపొందించిన నిబంధనలనుకాకుండా తమ స్వంత నిబంధనలను చేర్చుతూ కొంత మంది కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. సర్కస్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ టెండర్లలో రిజిస్ట్రేషన్ ఇన్‌వాలీడ్ అయిన కాంట్రాక్టర్‌కు పనులు వచ్చేందుకు సహకరించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. డీటీ సెక్షన్ నిర్వహించే టెండర్లను అకారణంగా పొడగిస్తూ వారికి నచ్చిన కాంట్రాక్టర్లకు ఇప్పిస్తూ పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నారని యాదయ్య విమర్శించారు. కొన్ని సందర్భాల్లో అంచనా రేట్ల కంటే తక్కువతో కోట్ చేసిన ఎల్-1లను పక్కనబెట్టి ఎల్-2 కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారని, ఇలాంటి అనేక సందర్భాలున్నాయని ఆరోపించారు. ఇలా వారిద్దరు అధికారులు కొత్తకొత్త నిబంధనలను పెట్టడంతో పనులు కూడా ముందుకు సాగడం లేదని, ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్, జనరల్ ఫండ్, పైపులైను పనులు, స్మశానవాటిక, పార్కుల పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో గత రెండేళ్లుగా నిర్వహించిన టెండర్లనుసమగ్రంగా విచారించి ఆ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు.

● **టెండర్లలో అక్రమాలు నా దృష్టికి రాలేదు..**

-కమిషనర్ కె శశాంక

ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ మోహన్‌కుమార్, డీఈఈ లక్ష్మినారాయణ టెండర్లలో నిబంధనలను పక్కనబెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు తనకు అందలేదని కమిషనర్ కె శశాంక తెలిపారు. అలాంటిదేమైనా జరిగినట్లు తెలిపితే తప్పకుండా విచారణ జరిపించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే 'గంగుల' శుభాకాంక్షలు



కరీంనగర్ టౌన్, జనవరి 2: కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును హైదరాబాద్‌లో కలిసి తిరుపతి నుంచి తీసుకువచ్చిన శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడంపై నియోజకవర్గ ప్రజల పక్షాన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా శంకర్



కొత్తపల్లి, జనవరి2: బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల శంకర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ ఉత్తర్వులు జారి చేశారు. శంకర్ ఇంతక ముందు దళిత మోర్చ జిల్లా ఇన్‌చార్జిగా ఉన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌కు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

● **భవిష్యత్ పై భయంతోనే జీవన్ రెడ్డి అసత్యపు ఆరోపణలు**

● **జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, జనవరి 2: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ రైతుపక్షపాతిగా రైతుల హృదయాల్లో నిలుస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక, ఇక భవిష్యత్తులో గెలవమనే భయంతో జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అవాస్తవమైన ఆరోపణలు చేశారని ఖండించారు. కాంగ్రెస్‌పాలనలో కనీసం రోజుకు పగటి పూట 9 గంటల కరెంటు కూడా ఇవ్వలేదని, దీనితో అనేక మంది రైతులు రాత్రివేళల్లో పాముకాటుకు, విద్యుత్ షాక్‌కు గురై చనిపోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వీటిని స్వయంగా గుర్తించిన సీఎం కేసీఆర్ రైతులకు ఎలాంటి హామీ ఇవ్వకుండానే 24 గంటల కరెంటును ఉచితంగా ఇస్తుంటే దీనిపై కూడా రాజకీయం చేస్తూ విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటివి ఎన్ని అసత్యపు ఆరోపణలు చేసినా రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ అధికారంలోకి రాదని, బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్, టీఆర్ఎస్‌పార్టీతోనే సాధ్యమని రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో నాయకులు తిరుపతినాయక్, కిమ్‌పహాద్, జక్కుల నాగరాజు, యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలి'

కరీంనగర్ టౌన్, జనవరి 2: ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ పిలుపునిచ్చారు. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్ .ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తుల ఉమ

సర్వేక్షణ్ బృందం ప్రశ్నలకు సమాధానమివ్వాలి

మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

కరీంనగర్ టౌన్, జనవరి 2: త్వరలో కరీంనగర్‌లో స్వచ్ఛసర్వేక్షణ్ బృందం పర్యటించి, నగరంలో చేపడుతున్న పారిశుధ్య పనుల పై అడిగే ప్రశ్నలకు సరైన సమాధానమివ్వాలని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన ఒకటో డివిజన్ బట్టిరాజారాం కాలనీలో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తబుట్టలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు ఇచ్చే సమాధానంతో పోటీలో కరీంనగర్‌కు మంచి ర్యాంకు వస్తుందన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసుకుని నేరుగా ట్రాక్టర్, ఆటోలకు ఇవ్వాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిగురు వెంకటమ్మ, నాయకులు చిగురు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతను పాటించాలి

నగరంలోని 32వ డివిజన్ లోని సప్తగిరి కాలనీలో కొత్తగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆ డివిజన్ కార్పొరేటర్ ఏవి రమణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ పనుల్లో నాణ్యత ప్రమాణాలను, వినియోగిస్తున్న మెటీరియల్‌ను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి త్వరగా పనులు పూర్తిచేయాలని సూచించారు.

'రాజమల్లయ్యకు కుమ్మర సంఘంతో సంబంధం లేదు'

సుభాష్‌నగర్, జనవరి 2: తెలంగాణ కుమ్మర సంఘంతో రాజమల్లయ్యకు ఎలాంటి సంబంధం లేదని సంఘం జిల్లా ఇంచార్జి రాష్ట్ర యువత అధ్యక్షుడు రాదారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజమల్లయ్య అనే వ్యక్తి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల అతడిని సంఘం క్రమశిక్షణ కమిటీ అతడు సంఘం కార్యక్రమాలు చేపట్టకూడదని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న హైదరాబాద్‌లోని బీసీ సాధికార భవనంలో రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమ్మక్క సారలమ్మ జాతరకు టెండర్లు

కొత్తపల్లి, జనవరి 2: మండలంలోని రేకుర్తి గ్రామంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాటుచేయనున్న దుకాణాలకు వేలం పాట నిర్వహించారు. సమ్మక్కసారలమ్మ జాతరవ్యవస్థాపకుడు పిట్టల శ్రీనివాస్, ఈవో అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంపీటీసీ ఏదుల్ల శేఖర్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

కరీంనగర్ టౌన్, జనవరి 2: ఢిల్లీలో వచ్చే నెల జరగనున్న జాతీయస్థాయి సీబీఎస్ఈ సైన్స్ ప్రదర్శనకు కొత్తపల్లి అల్ఫోర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి గుర్రం సమానీధర్‌రెడ్డి ఎంపికయ్యాడు. డిసెంబర్ 20, 30, 31 తేదీల్లో హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జోనల్ స్థాయిపోటీల్లో పాల్గొన్న ఆయన ఆటో మెటిక్ సిగేషన్ సిస్టమ్ విత్ మోయిశ్చార్ సెన్సార్, అలర్ట్ ప్రాజెక్టును ప్రదర్శించి ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి ఆయనను పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఆయన ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతులను పక్కదోవపట్టించేందుకే అసత్యపు ఆరోపణలు

కరీంనగర్ టౌన్, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి కోసం ఎకరాకు నాలుగువేలు, 24 గంటల పాటు ఉచిత కరెంటు, పండిన పంటకు గిట్టుబాటు ధరకల్పించడం, 48 గంటల్లో ధాన్యం డబ్బుల చెల్లింపులు చేయడం, ఏడాదికి రెండు పంటలే కాదు మూడు పంటలకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతుంటే జీర్ణించుకోలేక రైతులను పక్కదోవపట్టించేందుకు కాంగ్రెస్‌నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వై.సునీల్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో



మాట్లాడుతున్న సునీల్‌రావు

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎన్నికల హామీలో పేర్కొనకుండానే రైతుల కష్టాలను అర్థం చేసుకొని సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తే మాజీ మంత్రి జీవన్ రెడ్డి నిరంతరం కరెంటు ఇవ్వడం వృధా అంటూ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని, వాస్తవాలు చెప్పాలే తప్ప రైతులను పక్కదోవపట్టించే ప్రయత్నాలు సరికాదని సూచించారు. సీఎం కేసీఆర్ రైతులకు కల్పిస్తున్న పథకాలతో రైతులు టీఆర్ఎస్‌వైపు ఆకర్షితులు అవుతుండటంతో జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసిన రైతులు టీఆర్ఎస్‌కే పట్టం కడతారని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు చంద్రమౌళి, కన్నం వేణు, ఉపేందర్, వెంకట్‌రావు, వినోద్, అనిల్, ఖాదర్ పాల్గొన్నారు.

'ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి'

» తెలంగాణ నవజన సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌గౌడ్

సుభాష్‌నగర్/కొత్తపల్లి, జనవరి 2: అక్రమాలకు పాల్పడుతున్న ఎలగందుల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవజన సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మంద రమేశ్ గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.నిత్యావసర సరుకులను తరలిస్తున్నారని, ఉద్యోగులను ఇంటికి పిలిపించుకుని సొంతపనులు చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో పనిచేసిన కేర్ టేకర్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఉద్యోగం నుంచి తొలగించారని ఆరోపించారు. ఆ స్థానంలో చేరేందుకు పీజీ చదివిన విద్యార్థులు ఎందరో వచ్చినా తనకు నచ్చిన వారిని నియమించారని ఆరోపించారు. వారధి సొసైటీ ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి గడువు పూర్తయినా వారినే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్ స్థానికంగా నివాసం ఉండకుండా కరీంనగర్‌లో నివాసముంటూ స్కూల్‌కు వచ్చి వెళ్తుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు మధ్యలో మానేస్తే వారి స్థానంలో కొత్త విద్యార్థుల నుంచి భారీగా ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు.

'డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలి'

సుభాష్‌నగర్, జనవరి 2: వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కారుడ్రైవర్లు, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం నీలిమ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో కరీంనగర్ జిల్లా ఆల్ ప్రైవేట్ కార్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస వేతనచట్టం ప్రకారం డ్రైవర్లకు వేతనాలు, పీఎఫ్, బోనస్‌లు చెల్లించాలన్నారు. అనంతరం యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గుడికందుల సత్యం, ప్రధానకార్యదర్శి పున్నం రవి మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది డ్రైవర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారికి కేవలం 6 నుంచి 9 వేల రూపాయలే జీతాలు ఇస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. డ్రైవర్‌కు నెలకు 15 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండు నర్సింహస్వామి, పైడిపాల రాజేశం, కొత్తూరి ఉపేందర్, రవి, వెంకన్న, రమేశ్, ఆర్ సంతోష్, ఎ సతీష్, ఉదయ్‌కుమార్, భవన్‌కుమార్, సత్యనారాయణ, గిరి, కుమార్ పాల్గొన్నారు

స్కాలర్‌షిప్, ఫీజుల నిధుల విడుదలపై హర్షం

గణేశ్‌నగర్, జనవరి 2: జిల్లాలోని బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజుల కోసం రూ. 20 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంపై బీసీ సంఘాలు మంగళవారం హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజుల బకాయిలు నవంబర్ 14వ తేదీన జిల్లాకు 30 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ప్రస్తుత సంవత్సరం 2017-18కి సంబంధించిన రెన్యూవల్ విద్యార్థుల కోసం రూ. 20 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. బీసీ విద్యార్థులు ఇబ్బందులకు గురి కావద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారన్నారు. దానికి అనుకూలంగా నిధులు విడుదల చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మియ్యాపురం రవీంద్రచారి, తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా పుష్య పౌర్ణమి సామూహిక వ్రతాలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని 41వ డివిజన్, రాంనగర్ రమాసత్యనారాయణస్వామి అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పుష్య పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. అర్చకులు బహిరి అనిల్‌కుమార్, తిరునహరి ప్రవీణ్‌కుమార్ స్వామి వారికి అభిషేక, అర్చన, విశేషాలంకరణ చేశారు. అనంతరం గణపతి, గౌరి, నవగ్రహ పూజ తర్వాత వ్రత కథలను వినిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భక్తులు కోరుకున్న సాధారణ రోజుల్లో కూడా వ్రతాలు జరుగుతున్నాయన్నారు. వ్రతాల్లో పాల్గొనే దంపతులకు, భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తీర్థ ప్రసాద వితరణ తర్వాత అన్నదానం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ చల్ల స్వరూపారాణి, హరిశంకర్, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున రాజేందర్, అన్నదాత బొంపెల్లి శైలజా రవీందర్‌రావు, సభ్యులు సత్యనారాయణ, హనుమయ్య, సుగుణాకర్‌రావు, చెన్నయ్య, ప్రభాకర్, లక్ష్మయ్య, వాసరయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



వ్రతంలో పాల్గొన్న దంపతులు

వార్తలు

కవిత సంకలనం ఆవిష్కరణ

సుభాష్‌నగర్, జనవరి 2: మానవ విలువల పరిరక్షణ సేవా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, రచయిత నాగుల సత్యంగౌడ్ రచించిన మానవతాసారమే మధురం అనే కవిత సంకలనాన్ని మంగళవారం కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె అంజయ్య, జి భూమయ్య, పల్లెల్ల సందీప్ కుమార్, వొడ్నాల శ్రీనివాస్‌రావు,పల్లెల రాజమౌళి, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ యశ్‌పాల్‌సింగ్ పరిశోధనలకు అభినందనలు

తిమ్మాపూర్, జనవరి 2: శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డాక్టర్ యశ్‌పాల్‌సింగ్ చేసిన పరిశోధనలకు విద్యా సంస్థల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి, సిబ్బంది అభినందనలు తెలిపారు. యశ్‌పాల్‌సింగ్ ఆవిష్కరించిన నాలుగు ప్రాజెక్టులకు పెటెంట్ హక్కులు పొందే అర్హత సాధించాయని తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్‌రెడ్డి, డైరెక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు యశ్‌పాల్‌సింగ్‌ను అభినందించారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్, జనవరి 2: శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్‌లోని కేరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎఫ్రానిక్స్ వారిచే బుధవారం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీచైతన్య విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ డ్రైవ్‌కి హాజరయ్యే వారు బుధవారం ఉదయం 9.30 గంటలకు కళాశాలలో రిపోర్టు చేయాలని కోరారు.

సినిమా



శివ	మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర	ఒక్క క్షణం
రాజా డీలక్స్	కుటుంబ కథా చిత్రం
సాయికృష్ణ	10
తీరందాజ్	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీ తిరుమల	టైగర్ జిందాహై (హి)
మమత	హలో
వెంకటసాయి	2 కంట్రీస్

ప్రతిమ మల్టిప్లెక్స్

స్క్రీన్-1: ఎంసీఎ మిడిల్‌క్లాస్ అబ్బాయి (తె): 11ఉ, 1.45మ, 7.30రా, 10.15రా, టైగర్ జిందాహై (హి): 4.30సా,
స్క్రీన్-2: ఒక్క క్షణం (తె): 11.10ఉ, 2 కంట్రీస్ (తె): 2.10మ, హలో (తె): 5.10సా, 7.45రా, టైగర్ జిందాహై (హి): 10.30రా.

-గణేష్‌నగర్

చొప్పదండి

ఎంపీటీసీ స్థానాలకు ముగిసిన నామినేషన్లు

రామడుగు:(గంగాధర), జనవరి 2: మండలంలోని రెండు ఎంపీటీసీ స్థానాలకు మంగళవారంతో నామినేషన్ల పర్వం ముగిసింది. గంగాధర ఎంపీటీసీ స్థానానికి మడ్డపల్లి శ్రీనివాస్ టీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్లు దఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి పెరుక శ్రావన్ కుమార్ నామినేషన్ వేయగా టీఆర్ఎస్ బీజేపీల మధ్య పోరుకొనసాగనుంది. ఆచంపల్లి స్థా నానికి నేడు పర్నె రాంరెడ్డి టీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. టీడీపీ అభ్యర్థిగా నర్సిం గోజు సతీష్ రంగాచారి,స్వంతంత్ర అభ్యర్థి కొనబోయిన లక్ష్మన్, కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల మనోహర్ నామినేషన్లు వేశారు.

ఈ సీజన్ ఇక ఇంతే

- మరమ్మతులకు నోచుకోని డిస్ట్రిబ్యూటరీ కాలువలు
- రైతులకు తప్పని తిప్పలు

చొప్పదండి, జనవరి 2: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు పంటలకు విడుదలైన కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. ఏప్రిల్ 15 వరకు నీరు పంటలకు కొనసాగనుండగా అప్పటి వరకు కాల్వల మరమ్మతులు లేకపోగా గడిచిన ఏడాది మాదిరిగా రైతులకు ఇబ్బందులు పడే పరిస్థితిలు ఉన్నాయి. చొప్పదండి మండల పరిధిలోని డీ 83 నుంచి డీ 90 దాకా డిస్ట్రిబ్యూటరీ కాలువలుండగా డీ 83, డీ 86 కాల్వల కింద ఆయకట్టు భారీగా ఉంటుంది. డీ 83 కింద లక్ష 14 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా డీ 86 పరిధిలో 84 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రెండు కాల్వల ధ్వంసంమైయ్యాయి. అనేక చోట్ల కాలువ లైనింగ్ పాడై పోగా కాలువ చివరి భూములకు నీరు అందక ప్రతి సీజన్‌లో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కాల్వల మరమ్మతు పనులకు ప్రతిపాదనలు పంపించగా నిధులు మంజూరయ్యాయి. డీ 86కి 9 కోట్లకు పైగా నిధులు మంజూరు కాగా అనుమతుల లభించినట్లు తెలిసింది. అదే విధంగా డీ 84, డీ 85, డీ 87, డీ 88, డీ 89, డీ 90 కాల్వల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. ఏప్రిల్ 15 తర్వాత పంటల పనులను ప్రారంభించాడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. నీటి విడుదల ఆన్ ఆఫ్ పద్ధతిలో విడుదల చేయడం వల్ల కాలువ చివరి భూములకు నీరు అందదంలేదని అప్పుడే రైతుల్లో ఆందోళన ప్రారంభమయ్యాయి. సోమవారం చొప్పదండిలో డీ 87 కాలువ చివరి భూములకు నీరు అందలేదని రొడెక్కి నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో ఈసారి కాలువ పరిధి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తప్పని పరిస్థితి లేదు.



ధ్వంసమైన డిస్ట్రిబ్యూటరీ కాలువ

సంక్షిప్తంగా

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చొప్పదండి, జనవరి 2: రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండిలో టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని క్షీరాభిషేకం చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం చారిత్రాత్మక విషయమని, కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం సుమలత అన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం చుక్కారెడ్డి, ఎలిగేటి తిరుపతి, లోక రాజేశ్వర్ రెడ్డి, నలమాచు రామకృష్ణ, తోట శేషాద్రి, విఠల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలను నడుపవద్దు

చొప్పదండి, జనవరి 2: మద్యం తాగి వాహనాలను నడుపవద్దని సీఐ రమేశ్ అన్నారు. మంగళవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో పలువురికి ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాగి వాహనాలు, బైక్‌లు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, ఎంతో భవిష్యత్ గల యువత పెడదారి పట్టవద్దన్నారు. డిసెంబర్ 31న రాత్రి డ్రంక్ డ్రైవ్ నిర్వహించగా 8 మంది పట్టుబడగా, వారి కుటుంబ సభ్యులకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం తాగమని, తాగించమని ఈ సందర్భంగా సీఐ రమేశ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రశేఖర్, నరేశ్ రెడ్డి, స్వరూప్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్‌బెడ్ రూం ఇళ్లను వెంటనే నిర్మించాలి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

రామడుగు, జనవరి 2: ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా నిరుపేదలకు డబుల్‌బెడ్ రూ ఇల్లు వెంటనే నిర్మించాలని టీడీపీ మండల అధ్యక్షుడు అమిరిసెట్టి సుధాకర్ అన్నారు. రామడుగులో పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రెండేళ్ల క్రితం వెంకటగిరిలో ఇళ్ల నిర్మాణాలను భూమి పూజ చేసిన పనులకు మోక్షం లేదని, ఇప్పుడు మరోసారి గోపాల్‌రావుపేట నిర్మాణాలకు శంకు స్థాపన చేసి ఎవరిని మభ్యపెడుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం వల్లే మండలంలో నిర్మాణాలు జరగడం లేదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు బండ అజయ్‌రెడ్డి, నేరెల్ల వెంకటేశం, కోరె గట్టయ్య, అనుపురం వెంకటేష్‌గౌడ్‌, జిట్టవేణి రాజు,హరీష్, శేఖర్, చిరంజీవి పాల్గొన్నారు.

బీజేపీ వినూత్న నిరసన



వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

రామడుగు, జనవరి 2: మండలంలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని వెలిచాలలో వినూత్న నిరసన తెలిపారు. డబుల్‌బెడ్ ఇళ్లను నమూన బొమ్మలను స్థానిక జడ్పీటీసీ వీర్ల కవిత, సర్పంచ్ వీర్ల నర్సింగరావు, ఎంపీటీసీ బండపల్లి యాద గిరిలను అందజేస్తు పనులను ప్రారంభించాలని కోరారు. నాయకులు నర్సింగం, ఉప్పు శ్రీనివాస్, దిలిప్, పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా

గన్నేరువరం, జనవరి 2: బీజేపీ మండల పార్టీ ప్రధానకార్యదర్శి బుర్ర రాజ్‌కోటి గౌడ్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డికి పంపినట్లు ప్రకటనలో తెలిపారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

గన్నేరువరం, జనవరి 2: మండల కేంద్రంలో బుధవారం చీమలకుంటపల్లి గ్రామ చెరువు పనులను, మిషన్ కాకతీయ కింద ప్రారంభిస్తారని మండల టీఆర్ఎస్ పార్టీల అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు రావాలని కోరారు.

హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతి

శంకరపట్నం, జనవరి 2: కేశవపట్నం పోలీస్‌స్టేషన్లో పని చేస్తున్న ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్ల సందబోయిన శ్రీనివాస్, ఖాజాపయాజోద్దీన్‌కు ఏఎస్ఐలుగా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్‌ను వీణవంక ఏఎస్ఐగా, ఖాజాపయాజోద్దీన్‌ను సైదాపూర్ ఏఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆధార్‌తోనే ఎరువుల విక్రయాలు...

- నూతన సంవత్సరంలో ప్రారంభం

చొప్పదండి, జనవరి 2: రైతులు ఇకపై ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ తప్పనిసరిగా మారింది. ఎరువుల అక్రమ రవాణాను అరికట్టే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసు కువచ్చిన కొత్త పద్ధతి కొత్త సంవత్సరంలో ప్రారంభమయింది. చొప్పదండి, ఆర్నకొండ సహకార సంఘాల్లో ఎరువుల విక్రయాలను బయోమెట్రిక్ విధానంలో ఆధార్ లింకుతో విక్రయిస్తున్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఆధార్ నంబర్‌తో ఎరువుల కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. చొప్పదండి సహకార సంఘంలో సోమవారం ప్రారంభించగా ఆర్నకొండ సహకార సంఘంలో మంగళవారం ప్రక్రియను ప్రారంభించారు. రైతు వారిగా ఎన్ని ఎరువులు కొనుగోలు చేశారనే వివరాలు ఇకపై అది కారికంగా నమోదు అవుతాయి. రైతులకు ఎలాంటి నష్టం లేకపోగా ఆధార్ అనుసంధానంతో ఎరువుల విక్రయాలు ప్రారంభం అయ్యాయి. సంఘంలో, విక్రయ దుకాణాల దగ్గర ఎరువుల వివరాలు వివరాలు క్షణాలలో తెలిసిపోతాయి.



వేలిముద్ర వేస్తున్న మహిళా రైతు

గ్రామ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టిన పోలీసులు



మాట్లాడుతున్న ఏసీపీ

రామడుగు:(గంగాధర), జనవరి 2: ప్రజలతో మమేకం కావడంతో పాటు సమస్యల పరిష్కార మార్గం కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామ సందర్శన పేరిట పోలీసులు ప్రత్యేక కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. గంగాధర చౌరస్తా వద్ద రూరల్ ఏసీపీ ఉషా విశ్వానాథ్ మంగళవారం గ్రామ సందర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పోలీసులంటే ప్రజల రక్షణ కోసమే పని చేస్తారని సీపీ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఫ్రెండ్లీ పోలీసింగ్‌గా మార్చారని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు పరిష్కర మార్గలు చూపెట్టడానికే గ్రామ సందర్శన అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొదటి సారిగా కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమం లో చొప్పదండి సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ స్వరూప్‌రాజ్, సర్పంచ్‌రామానుజం పాల్గొన్నారు.

యువత మొక్కలు నాటాలి

గన్నేరువరం, జనవరి 2: యువత మొక్కలను నాటి సంరక్షించాలని ఎస్సై వంశీకృష్ణ్ అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వంశీకృష్ణన్ మంగళవారం మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టెబుల్ అంజయ్య, కానిస్టేబుల్ వినోద్, ముస్తాఫా అలీ, రాజు, పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలు బంద్

గన్నేరువరం, జనవరి 2: ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ చిలువేరు తిరుపతి మృతికి సంతాపంగా ప్రైవేటు పాఠశాలలను బంద్ చేశారు. బూర వెంకటేశ్వర్లు, లయన్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, తిప్పర్తి రత్నాకరా చారి,బూట్ల శ్రీనివాస్, ఎస్ఆర్‌కె రంగారెడ్డి, పాల్గొన్నారు.

తూము నిర్మాణ పనుల పరిశీలన

రామడుగు, జనవరి 2: మండలంలోని వెలిచాలలోని పెద్ద, చిన్న చెరువును నిం పడానికి వరదకాలువ వద్ద ఏర్పాటు చేయ నున్న తూము నిర్మాణ పనులను స్థానిక రైతులు పరిశీలించారు. వెలిచాల ఎంపీటీసీ బండపల్లి యాదగిరి ఆధ్వర్యంలో తాడిజెర్రిలో చేపడుతున్న తూము నిర్మాణాపు పనులను పరిశీ లించి ఎమ్మెల్యే బొడిగె శోభకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో గర్శందుల నిర్మల ప్రభా కర్, పెద్దిగారి ఎల్లయ్య, లక్ష్మన్, కాడె నర్సింగం,దిలిప్ పాల్గొన్నారు.



వరదకాలువను పరిశీలిస్తున్న రైతులు

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసంబంధం ఉంటుంది
2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది

2. శీర్షికా పద్ధతిలో లోపం
1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
4) పైవన్నీ

3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
2) విద్యార్థికి విసుగు రావచ్చు
3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
4) మనో వైజ్ఞానికంగా తగినది

4. శీర్షికా పద్ధతిలో లాభం?
1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు

5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
1) మనో వైజ్ఞానిక ఆధారాలు
2) అభ్యసన అనుభవాలు
3) భాషా శైలి 4) విషయ జ్ఞానం

6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి

7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

8. కిందివాటిలో రచయిత లక్షణం?
1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
4) పైవన్నీ

9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
1) ఉపయోగితా సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
4) విరామ సమయ సద్వినియోగ సూత్రం

10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి

11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3

12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 140 మార్కులు
3) 110 మార్కులు 4) 120 మార్కులు

13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 1200 మార్కులు 2) 300 మార్కులు
3) 250 మార్కులు 4) 350 మార్కులు

14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 150 మార్కులు
3) 200 మార్కులు 4) 50 మార్కులు

15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 40 మార్కులు 2) 100 మార్కులు
3) 150 మార్కులు 4) 50 మార్కులు

16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
1) చారిత్రక పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి

17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
1) చారిత్రక 2) శీర్షిక
3) ఏక కేంద్ర 4) శాఖాంతర

18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజీ సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
3) గెస్టాల్ట్ వాదం
4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టీఆర్‌టీ - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏకకేంద్ర
3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి

20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్ర
3) రుతు క్రమ 4) సమైక్య

21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్రక
3) రుతు క్రమ 4) సమైక్య

22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందించే పద్ధతి ఏది?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

25. COPES ముఖ్య ఉద్దేశం?
1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
2) మౌళిక భావనలను పెంపొందించడం
3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం

26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
1) లాటిన్ 2) గ్రీక్
3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం

28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) వెన్నింగ్ హామ్
3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్

30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
1) సిన్ఫన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
3) జాకబ్ సన్ 4) ఎడ్వర్డ్ విక్టర్

33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వర్‌భాయి పటేల్ కమిటీ-1977

34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
3) సామాజిక వనరుల సద్వినియోగం
4) చిన్న కుటుంబ భావన

35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
1) 80, 20 2) 20, 80
3) 70, 30 4) 50, 50

36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
1) 3 2) 5 3) 7 4) 10

37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
1) కొఠారి కమిషన్
2) మాధ్యమిక విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వర్ భాయి పటేల్ కమిటీ

38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
1) కృత్య కేంద్రీకృత సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) అనుభవ సామర్థ్యం సూత్రం
4) వ్యవస్థీకరణ సూత్రం

39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం

40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
1) అనుభవ సామర్థ్య సూత్రం
2) వ్యవస్థీకరణ సూత్రం
3) దూరదృష్టి సూత్రం
4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
1) వ్యవస్థీకరణ సూత్రం
2) అనుభవ సామర్థ్య సూత్రం
3) మార్పునకు అనువుగా ఉండటం
4) ఏదీ కాదు

42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి

43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
1) ఏక కేంద్ర 2) చారిత్రక
3) ప్రక్రియ 4) శీర్షిక

44. అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి

45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి

46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
3) తార్కిక పద్ధతి 4) చారిత్రక పద్ధతి

48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి

49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి

50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
1) సిన్ఫన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
    a) Open Closed Principle
    b) Open Class Principle
    c) Organized Closed Principle
    d) None of These
11. **LSP stands for:**
    a) Local Substitution Principle
    b) Liskov Substitution Principle
    c) Labeled Substitution Principle
    d) None of These
12. **DIP stands for:**
    a) Domain Inversion Principle
    b) Diodic Inversion Principle
    c) Dependency Inversion Principle
    d) None of These
13. **ISP stands for:**
    a) Interface Segregation Principle
    b) Internet Segregation Principle
    c) Informal Segregation Principle
    d) None of These
14. **OOP was practiced in the:**
    a) 1970s b) 1980s
    c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
    a) 1930s b) 1960s
    c) 1950s d) None of These
16. **Full form of DOS:**
    a) Disk Operating System
    b) Disk Operating Software



    c) Digital Output System
    d) None of These
17. **DOS file names are restricted to:**
    a) 5 Characters
    b) 6 Characters
    c) 8 Characters
    d) None of These
18. **OLE stands for:**
    a) Operational Linking and Enabling
    b) Object Linking and Enabling
    c) Object Linking and Embedding
    d) None of These
19. **Which shows the name of file:**
    a) Title Bar b) Menu Bar
    c) Standard Tool Bar
    d) None of These
20. **Open, Print and Save display on:**
    a) Menu Bar b) Standard Tool Bar
    c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
    a) Menu Bar b) Formatting Tool Bar
    c) Standard Tool Bar
    d) None of These
22. **Presentations made on:**
    a) MS Word b) MS Excel
    c) MS Power Point
    d) None of These
23. **Slides prepares in:**
    a) MS Word b) MS Power Point
    c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
    a) Data Base Management System
    b) Document Base Management System
    c) Digital Base Management System
    d) None of These
25. **RDBMS means:**
    a) Relational Data Base Management System
    b) Reliable Data Base Management System
    c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
    a) World Wire Web
    b) World Wide Web
    c) World Width Web
    d) None of These
27. **Full form of IP:**
    a) Internet Programming
    b) Internet Protection
    c) Internet Protocol
    d) None of These
28. **PPP stands for:**
    a) Point Power Protocol
    b) Point to Point Protocol
    c) Power Point Presentation
    d) None of These
29. **URL is:**
    a) Uniform Resource Locator
    b) Universal Region Locator
    c) Uninterrupted Resource Locator
    d) None of These
30. **KVM stands for:**
    a) Keyboard Verstality in Mouse
    b) Keyboard, Video, Mouse
    c) Keyboard, Video, Music
    d) None of These
31. **SAN refers to:**
    a) Storage Area Network
    b) Sample Annual Numbers
    c) Search Access Network
    d) None of These
32. **Full form of COMPUTER is:**
    a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
    b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
    c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
    d) None of These
33. **COBOL is:**
    a) Common Business Oriented Language
    b) Computer Basics in Other Language
    c) Computer Business Oriented Language
    d) None of These
34. **Ctrl + A is for:**
    a) To Save b) To Select Whole Area
    c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
    a) To Italic b) To Redo
    c) To Save d) None of These
36. **SIM means:**
    a) Speed In Mobile
    b) Special Identity Module
    c) Subscriber Identity Module
    d) None of These
37. **CPU is:**
    a) Control Processing Unit
    b) Computer Programming Unit
    c) Central Processing Unit
    d) None of These
38. **Cable TV network is example of:**
    a) MAN b) LAN
    c) VAN d) None of These
39. **RAM stands for:**
    a) Read Access Memory
    b) Random Access Memory
    c) Rewritable Access Memory
    d) None of These
40. **ROM stands for:**
    a) Read Operating Memory
    b) Random Oriented Memory
    c) Read Only Memory
    d) None of These
41. **Which device connects LAN to Internet :**
    a) HTML b) Bridge
    c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
    a) Drawing a Picture
    b) Talking On the Phone
    c) Writing a Letter
    d) None of These
43. **What do you do to start the slide show:**
    a) Click on Go
    b) Click on Slide Show Icon
    c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
    a) Ctrl + K b) Ctrl + T
    c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
    a) Ctrl + H b) Ctrl + K
    c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
    a) Press Shift + F7 b) Press F7
    c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
    a) Ctrl + F b) Ctrl + G
    c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
    a) Ctrl + H b) Ctrl + F
    c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.

అర్హత: బిఇ/బిటెక్

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 15

వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత

వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

చివరి తేదీ: 2018 మార్చి 19

ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5

వెబ్‌సైట్: http://admissions.tiss.edu

ఆరోగ్య పరిశుభ్రత కిట్లను

సద్వినియోగం చేసుకోవాలి

» కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్



ఆరోగ్య పరిశుభ్రత కిట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ టౌన్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయ బాలికలకు అందిస్తున్న ఆరోగ్య పరిశుభ్రత కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. మంగళవారం ఆయన కరీంనగర్ కస్తూరిబా బాలికల విద్యాలయంలో బాలికలకు అందించే ఆరోగ్య పరిశుభ్రత కిట్లను పరిశీలించారు. ఈ నెల 1 నుంచి నాణ్యత గల నాలుగు స్నానపు సబ్బులు, రెండు బట్టల సబ్బులు, 24 షాంపు ప్యాకెట్లు, కొబ్బరినూనె, ఫేస్ పౌడర్, టూత్ పేస్ట్, బ్రెష్, టంగ్‌క్లీనర్, దువ్వెన, బొట్టు బిల్లలు, రిబ్బన్లు, హెయిర్ బ్యాండ్స్, శానిటరీ నాప్‌కిన్, దోమల నివారిణి, హ్యాండ్‌వాష్ అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్ఫూర్తి విద్యా పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ సెక్టోరల్ అధికారులు జె అనురాధ, పి రాజభానుచంద్రప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల దిష్టిబొమ్మ దహనం

గణేశ్‌నగర్, జనవరి 2: కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో సేవలను బంద్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రజాఆరోగ్య పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గీతాభవన్ చౌరస్తాలో కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలను అరికట్టాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ను రద్దు చేయడం సరైన నిర్ణయమన్నారు. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం చౌకగా లభిస్తుందన్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఏర్పాటు చేసి పార్లమెంట్‌లో చట్టం చేయడం వల్ల కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులన్నీ దీని పరిధిలోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కనకం నరేష్, రాష్ట్ర కార్యదర్శి నమిండ్ల రాజేశ్వర్‌రావు, నాయకులు యశోద, అజయ్, కొలునూరి సురేష్, చౌడమల్ల మోహన్, కందుకూరి బాబు, అజయ్, కార్తికేయ, వంశీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీపీఏపీఎస్ నాయకులు